కలియుగ పొన్న కథ
యక్షగానము
వెల: 1 రూపాయి మాత్రమే.
శారద రామాయణము, (శ్రీ) పాండురంగ మహిమ వెల: 25 న. పై.
అన్ని బుక్‌షాప్‌లలో దొరుకును.
శ్రీరామచంద్ర విలాస్, ఉస్మాన్‌గంజ్ ఎదుట లభించును.
ఈ పుస్తకము మా అనుమతి లేనిది ఇతరులు ముద్రించకూడదు.
ప్రకాశకులు:
శ్రీ విఠలేశ్వర బుక్ డిపో,
పెద్దబజార్, మెదకు (ఆం. ప్ర)

గోలకొండ పత్రిక

సంపాదకుడు: ఎన్. నరోత్తమరెడ్డి, ఎం.ఏ

స్థాపితము 1926 రిజిస్టర్ నెం. ఎ. 92

అమ్మకమునకు
ఖైరతాబాదు స్టేషనుకు ఎదురుగావున్న మునిసిపల్ నెం. 920 గల బంగళా విక్రయించబడును.
వివరములకు: ఈ క్రింది అడ్రసుకు సంప్రదించగలరు.
ఆర్. ఆర్. జీవన్‌లాల్
బట్టల దుకాణం, పత్తర్‌గట్టి
హైద్రాబాద్, ఫోన్ నెం 4048

సంపుటి 15 సంచిక: 29 - :: - హైద్రాబాద్ గురువారం 1-2-1962 - :: - 4 పేజీలు 7 నయాపైసలు

భారతదేశంపాకిస్తాన్‌పై యుద్ధానికి దిగడం లేదు

పాక్ నాయకుల ప్రచారానికి ప్రధాని నెహ్రూ ఖండన

ఉభయ దేశాలు నిర్వుద్ధ ప్రకటన చేయవచ్చని పాకిస్తాన్‌కు ఆహ్వానం

జమ్ము, జనవరి 31

పాకిస్తాన్ నాయకులు ప్రచారం చేస్తున్నటుల భారత దేశానికి పాకిస్తాన్‌పై దాడిచేసే ఉద్దేశ్యం ఏమాత్రం లేదని ప్రధాని నెహ్రూ నేడు ఇక్కడ ప్రకటించారు.

కాశ్మీర్ లో అకమంగా అన్యాయంగా కొంత భూభాగాన్ని పాకిస్తాను కాజేసినా ఇతర అత్యాచారాలు జరిపినా ఇప్పటివరకు భారత దేశం పాకిస్తాన్‌పై దాడికి దిగలేదని కాని ఒకవేళ పాకిస్తాన్ భారత దేశముపై యుద్ధానికి దిగితే పూర్తి శక్తితో ఇండియా దాన్ని ఎదుర్కొన గలదని ప్రధాని నెహ్రూ స్పష్టం చేశారు.

ఇక్కడ గొప్ప బహిరంగ సభలో ప్రసంగిస్తూ ఉభయ దేశాల మధ్యగల సమస్యను పరిష్కరించుకోవడానికై వాయిదా నికి దిగబోమని ఇండియా-పాకిస్తాన్‌లు ప్రకటించాలని ఇందుకై భారత దేశం పాకిస్తాన్‌ను ఆహ్వానిస్తున్నదని ప్రధాని నెహ్రూ తెలిపారు.

"పాకిస్తాన్ తనపై దాడికి భారత దేశం సంసిద్ధమవుతున్నదని చేస్తున్న ప్రచారం ఆశ్చర్యకరంగా ఉన్నది. అస్పుడప్పుడు భారత దేశంపై వ్యతిరేక ప్రచారానికి దిగడం, భారత దేశాన్ని నిందించడంమినహా పాకిస్తాన్ నాయకులకుమరోపని లేనట్టు కాన్పిస్తున్నది తమదేశపు అంతరంగికఇబ్బందుల కప్పిపుచ్చుకోవడానికే ఇట్టిప్రచార

(చివరి పేజీ చూడుడు)

నేపాల్‌కు ఇండియా ఆక్షేపణ

న్యూఢిల్లీ, జనవరి 31

ప్రధాని నెహ్రూ మరియు భారత ప్రభుత్వముపై నేపాల్ విదేశాంగమంత్రి డా॥ తులసిగిరి చేసిన ఆరోపణలకు భారత ప్రభుత్వం తీవ్రమైన ఆక్షేపణను నేపాల్ ప్రభుత్వానికి తెలిపింది.

భారత ప్రభుత్వ ఆక్షేపణ పత్రం భారతదేశంలోని నేపాల్ రాయబారి నారాప్రసాద్ శాపాకు అందచేయబడినది. నేపాల్ రాయబారి శ్రీశాపా నిన్న భారత విదేశాంగ మంత్రాంగ కార్యాలయానికి పిలువబడి ఈఆక్షేపణ పత్రం అందించబడింది. నేపాల్ విదేశాంగ మంత్రి చేస్తున్న భారత వ్యతిరేక ప్రకటనలనిరాధారములైనవని తీవ్రమైనవని ఈ ఆక్షేపణ పత్రములో తెలుపబడింది.

కర్నూలులో విద్యార్థులపై బాష్పవాయువు ప్రయోగం

నలుగురికి గాయాలు, నలభై మంది అరెస్టు

కర్నూలు, జనవరి 31

ఇక్కడి ఉస్మానియా కళాశాల విద్యార్థుల సమావేశంపై పోలీసులు నేడు బాష్పవాయువును ప్రయోగింపవలసి వచ్చింది. నల్గురు విద్యార్థులు గాయపడినారని 40 మంది పోలీస్ కస్టడీలోనికి తీసుకోబడినారని తెలుస్తున్నది.

ఉస్మానియా కళాశాల విద్యార్థులు నేటి మధ్యాహ్నం ఊరేగింపు రూపముగా ప్రభుత్వ మాడల్ హైస్కూలుకు తర్వాత మున్సిపల్ హైస్కూలుకు వెళ్ళి ఆ పాఠశాలలు మూసివేయాలని కోరారట. పోలీసులు హెచ్చరించినా విద్యార్థి సమూహం చెదరిపోలేదు తర్వాత పోలీసులు పాఠశాలల ఆవరణ నుండి విద్యార్థుల బయటికి వెళ్ళగొట్టగలిగారు. ఈ చెదర గొట్టడంలో నల్గురు విద్యార్థులు గాయపడినారు. 40 మంది పోలీస్ అదుపులోనికి తీసుకోబడినారు.

కొద్దిసేపటి తర్వాత విద్యార్థులు ఫస్టు క్లాస్ మేజిస్ట్రేటు కోర్టు ముందు పోగయినారు. వీరిలో కొందరు పోలీసులపై రాళ్ళురువ్వారని చెప్పబడుతున్నది. అప్పుడు పోలీసులు వీరిని చెదర గొట్టడానికై బాష్పవాయువు ప్రయోగించారు.

శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయపు వివిధ కేంద్రాలలోని కళాశాల విద్యార్థులు నెలరోజుల నుండి సమ్మె చేస్తున్నారు. ఈమధ్య కర్నూలుకు ముఖ్యమంత్రి వచ్చినపుడు వివాదాంశాలపై రాజీకుదిరి ఇక్కడి కళాశాల విద్యార్థులు సమ్మె చాలించినటుల చెప్పబడింది.

అమెరికా మేలో పరిశీలిస్తుందట

వాషింగ్‌టన్, జనవరి 31

భారతదేశానికి గత జూన్ లో 1,295 మిలియన్ డాలర్ల గ్రాంటు నిచ్చుటకు అమెరికా నిర్ణయించింది. మరికొంత సహాయాన్ని అందచేయు విషయములో వచ్చే మేలో పరిశీలన జరుగుతుందని ప్రకటించబడింది.

ఆంధ్రప్రదేశ్‌లో రోడ్డు సౌకర్యాల అభివృద్ధి

మూడవ ప్రణాళికలో మొత్తం 14 స్కీముల అమలు

హైద్రాబాదు, జన 31

రోడ్డు రవాణా మరియు రాకపోకల సౌకర్యాల అభివృద్ధి పరచడానికి ఆంధ్రప్రదేశ్ మూడవ ప్రణాళికలో రు. 1150.00 లక్షల వ్యయంతో కూడుకున్న పథ్నాలుగు స్కీములు చేర్చబడినవి.

ఆంధ్రప్రదేశ్‌లో సగటున నూరు చదరపు మైళ్ళకు 18 మైళ్ల పొడవు రోడ్డు కలదు. పూర్తి దేశంమీద లెక్క కట్టిచూస్తే నూరు చదరపు మైళ్లకు 26 మైళ్ళ పొడవు రోడ్డు కలదు.

ఇరువది సంవత్సరాలలో 1961 నుండి 1981 వరకు దేశంలో రోడ్డు సౌకర్యాల అభివృద్ధికి ఒక మాస్టరు ప్లాను సిద్ధంచేయబడింది దానిని అనుసరించే మూడవ ప్రణాళికకై రోడ్డు అభివృద్ధి కార్యక్రమాలు రచింపబడినవి. మన దేశంలో ప్రతి గ్రామానికి నాల్గుమైళ్ళ చేరువలోపు మొరంరోడ్డు ఉండాలని ఒకటిన్నర మైలులోపు ఇతరరకాల రోడ్డు సౌకర్యం ఉండాలని లక్ష్యం పెట్టుకోబడింది. ఆంధ్ర ప్రాంతంలో రోడ్ల అభివృద్ధికి రు. 870 లక్షల మేరకు తొమ్మిది స్కీములు తెలంగాణా ప్రాంతానికి రు. 280 లక్షల మేరకు ఐదు స్కీములు చేపట్టబడుతవి. ఈ రోడ్ల అభివృద్ధి కార్యక్రమాలకై వర్తమాన సంవత్సరంలో రు. 199 లక్షలు ఖర్చు చేయబడుతవి.

రోడ్డు రవాణా సౌకర్యాల అభివృద్ధి పరచడానికిగాను ప్రభుత్వం ఆర్.టి.సి.కి రు. 35 లక్షల ఋణాన్ని ఇవ్వగలదు.

భూమి శిస్తు శాసనాల క్రోడీకరణ

రాష్ట్ర లా కమిషన్‌చే పూర్తి

హైద్రాబాద్, జనవరి 31

ఆంధ్రప్రదేశ్‌లో ప్రస్తుతము అమలులోగల వివిధ భూమిశిస్తు శాసనాల క్రోడీకరించడాన్ని రాష్ట్ర లాకమిషన్ పూర్తిచేసింది.

ఈక్రోడీకరింపబడిన శాసనాలు ప్రధానముగా సర్వే సెటిల్‌మెంట్ల ప్రొసీజర్‌కు సంబంధించినవి. ఇవి 250 క్లాజులను కలిగి ఉన్నాయి.

లాకమిషన్ అధ్యక్షులు సి. సత్యనారాయణరావుప్రతిపాదనలతో మాట్లాడుతూ ఈక్రోడీకరణ ననుసరించి సమగ్రమైన ల్యాండ్ కోడ్ సిద్ధంచేయబడుతుందని ఇది ప్రభుత్వానికి అందచేయబడుతుందని తెలిపారు. ఈకమిషన్ సమావేశం మార్చి 7 వ తేదీన జరుగుతుంది.

రాష్ట్ర లా కమిషన్ ఇక చేపట్టనున్న రెండవపని పోలీస్ కోడ్‌కు సంబంధించింది.

రెండు అగ్ని ప్రమాదాలు

తాడేపల్లిగూడెం, జన 31

వాడలి గ్రామంలో జనవరి 22 న జరిగిన అగ్నిప్రమాదంలో పదకొండు ఇండ్లు దగ్ధమైనవి.

పెనుగొండలో జనవరి 24 న జరిగిన అగ్నిప్రమాదంలో 18 పేదకుటుంబాలు నివసించే ఇండ్లు అగ్నికి ఆహుతి అయినవి.

అఖిల భారత పారిశ్రామిక ప్రదర్శనము
జనవరి 1 నుండి ఫిబ్రవరి 10 వరకు
ఫల, పుష్ప ప్రదర్శనము
1962 సం॥ ఫిబ్రవరి 1, 2, 3 తేదీల్లో
ఆంధ్రప్రదేశ్ గవర్నమెంటు డిప్యూటీ ముఖ్యమంత్రి శ్రీ కె. విరంగారెడ్డిగారు నేడు సా॥ 6-30 గంటలకు బహుమతులను ఇచ్చెదరు. ఈ ప్రదర్శనములో పాల్గొనువారందరు కార్యక్రమమునకు హాజరు కాగలరు.
శునక ప్రదర్శనము
హైద్రాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ మేయరు శ్రీరామ్మూర్తి నాయుడు అధ్యక్షత వహించి నేడు సా॥ 5-90 గంటలకు బహుమతులను ఇచ్చెదరు.
(Ex 62—44)

Pay-day is Savings day
PURCHASE Concession Coupons
FROM ANY BRANCH OF
FASHIONS ELECTRIC DRY-CLEANERS
and Save 20%

రైళ్ళలో నేరాలసంఖ్య తగ్గుదలకు చర్యలు

ఉన్నతాధికారుల సమావేశంలో చర్చ

న్యూఢిల్లీ, జనవరి 31

రైళ్ళలో జరిగే నేరాల సంఖ్యను తగ్గించడానికి తీసుకోవలసిన చర్యలు నేడిక్కడ జరిగిన ఉన్నతాధికారుల సమావేశములో చర్చించారు. కేంద్ర దేశీయాంగశాఖ కార్యదర్శి రైల్వే బోర్డు అధ్యక్షుడూ పశ్చిమ బెంగాలు, బీహారు, ఉత్తరప్రదేశ్ రాష్ట్రాల పోలీసు ఇన్సుపెక్టరు, జనరళ్ళు యీ సమావేశానికి హాజరయినారు.

రైళ్ళలో ఏకాండపు రైలుపెట్టెలను ప్రవేశపెట్టాలనీ, ఎక్స్‌ప్రెస్, మెయిల్ రైళ్ళలో రాత్రిపూటమధ్య పెట్టె పోలీసు గస్తీ దళాల వారికి ప్రత్యేకించాలనీ, పోలీసు దళముపద్ద శక్తిమంతమైన-సెర్చిలైట్లు-వుండాలని సూచించారు. నడుస్తున్న రైళ్ళు, రైల్వేస్టేషనులు, రైల్వేయార్డులలో తీసుకోవలసిన భద్రతా చర్యలు గూడా చర్చించబడ్డాయి.

భారతరైల్వేలు రోజుకు సుమారు 45లక్షల మంది ప్రయాణికులను చేరవేస్తున్నాయనీ, పోలీసుదళము పరిమితముగా వున్నదనీ, రైల్వే పోలీసు దళాన్ని ఎక్కువ చేయాలన్నారు. చిన్న దొంగతనము నుంచి హత్యల వరకూ లెక్కవేస్తే సాలీనా 45,000 నేరాలు రైళ్ళలో జరుగుతున్నాయనీ, సాలీనా రైళ్ళలో 6నుంచి 8హత్యలు జరుగుతున్నాయనీ, దేశముమొత్తము మీద సాలీనా 10,000 హత్యలు జరుగుతున్నాయనీ, రైళ్ళలో దొంగతనాలు 151 జరగగా; దేశములో సాలుకు 6,000 జరుగుతున్నాయనీ తెలియజేశారు.

రైల్వే అధికారులకు వచ్చే ఫిర్యాదులకు సంబంధించిన నేరాలు నిజానికి రైల్వే ఆవరణలలోనూ, రైళ్ళలోనూ జరిగినవి ఎక్కువ లేవనీ, యితర చోట్ల హత్యచేసి శవాలను మాత్రము రైలుపట్టాల ప్రక్కన పడవేసిన సందర్భాలున్నాయనీ రైల్వే అధికారులు చెప్పారు.

సైప్రస్‌లో తొలి భారత హైకమీషనరు

అధికార నియామక పత్రాల సమర్పణ

న్యూఢిల్లీ, జనవరి 31

సైప్రస్ రిపబ్లిక్‌కు మొట్టమొదటి భారత హైకమీషనరుగా నియమితులైన శ్రీ ఐ. ఎస్. చోప్రా తమ అధికార నియామక పత్రాలను సైప్రస్ అధ్యక్షులు ఆర్చిబిషప్ మకారియోసుకు సమర్పించారు.

తన అధికార నియామక పత్రాలు సమర్పిస్తూ శ్రీ చోప్రా సైప్రస్ అధ్యక్షునికి ప్రజలకు భారత రాష్ట్రపతి, భారత ప్రజల అభినందనలను తెలియజేశారు.

గాంధీజీ అడుగుజాడల్లో నడచుట

ఆయనపట్ల నిజమైన శ్రద్ధాంజలని శ్రీ సచార్

హైద్రాబాద్, జనవరి 31

గాంధీజీ అడుగుజాడల్లో నడచుట మనమాయన పట్ల చూపు శ్రద్ధాంజలికి యేకైక మార్గమని ఆంధ్రప్రదేశ్ గవర్నర్ శ్రీ భీంసేన్ సచార్ అన్నారు.

నిన్నసాయంత్రం మేయరు శ్రీరామ్మూర్తినాయుడు అధ్యక్షతన ఏర్పాటు చేయబడిన సమావేశములో గవర్నర్ పై విధంగా అన్నారు-

కుష్ఠువ్యాధి నివారణ దినసము కూడ నిన్ననే జరుపబడింది- నగరములోని కసాయి దుకాణాలన్నీ నిన్న మూయబడినవి- ....

అమెరికాచే భూగర్భంలో మరోఅణ్వస్త్ర పరీక్ష

వాషింగ్‌టన్, జనవరి 31

నెవాడ దగ్గర అమెరికా భూగర్భంలో నిన్న మరొక అణ్వస్త్ర పరీక్ష జరిపిందని అణుశక్తి కమిషన్ ప్రకటించింది.

కాంగ్రెసు అధ్యక్షుని పర్యటన

హైదరాబాదు, జనవరి 31

అఖిల భారత కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ నీలం సంజీవరెడ్డి ఫిబ్రవరి 7వ తేదీనుంచి 16వ తేదీవరకు రాష్ట్రములో క్రింది విధముగా యెన్నికల పర్యటన జరుపుతారు. శ్రీ సంజీవరెడ్డి 7వ తేదీన మద్రాసునుంచి కాళహస్తి మీదుగా మదనపల్లి చేరతారు. 8వ తేదీన ఆనంతపురంజిల్లాలోను 9వ తేదీన వుట్లూరు నియోజక వర్గము చూచుకొని 11 వ తేదీన కడపజిల్లాకు వెళ్ళి కమలాపురం, ప్రొద్దుటూరు, రాయచోటి, రాజంపేట ప్రాంతాలను సందర్శిస్తారు. 12, 13, 14 తేదీలలో నెల్లూరు, గుంటూరు, కృష్ణా జిల్లాలలోను 15, 16 తేదీలలో ఖమ్మం, వరంగల్, నల్లగొండ జిల్లాలలోను పర్యటించి రాత్రికి ఆయన హైదరాబాదు వస్తారు.

మహారాష్ట్ర శాసన సభకు 1,158 మంది పోటీ

మొత్తం 264 స్థానాలకు కాంగ్రెసు పోటీ

బొంబాయి, జనవరి 31

మహారాష్ట్ర శాసనసభ 264 స్థానాలకు పార్టీల అభ్యర్థులు, ఇండిపెండెంట్లు మొత్తం 1,158 మంది పోటీ చేయుచున్నారనినిన్నయిచట ప్రకటించబడిన నామినేషన్ల తుదిజాబితావల్ల తెలిసింది.

కాంగ్రెస్ అన్నిస్థానాలకు పోటీ చేయుచున్నది. సంయుక్తమహారాష్ట్ర సమితి 237 గురిని నిలిపింది. భారతీయ జనసంఘం 127 గురిని, ప్రజా సోషలిస్టుపార్టీ 100 మందిని నిలుపుచున్నది. సంయుక్త మహారాష్ట్ర సమితి నిలుపుతున్న 237 గురిలో పెజెంట్సు వర్కర్సుపార్టీవారు 81 మంది, కమ్యూనిస్టులు 54 గురు, రిపబ్లికన్లు 63 గురు, హిందూమహాసభ 7 గురు, ఇండిపెండెంట్లు 21 మంది, జనతఅఘాది ఇద్దరు, లాల్ నిషాన్ పార్టీవారు 5 గురు, రెవల్యూషనరీ కమ్యూనిస్టుపార్టీవారు ఒకరుఉన్నారు.

స్వతంత్రపార్టీ 8 గురిని, రామరాజ్య పరిషత్తు 11 గురిని లోహియా వర్గ సోషలిస్టుపార్టీ 15 గురిని పోటీకి నిలుపుచున్నవి. ఇండిపెండెంట్లు 395 గురు వున్నారు. వీరిలో 42 మంది గుర్తింపులేని పార్టీలకు చెందినవారున్నారు.

నేపాల్ సరిహద్దుపై చైనాదళాల కేంద్రీకరణ

సిక్కింరాజు ప్రకటనపై నేపాల్ విమర్శ

ఖట్మాండు, జన 31

చైనాదళాలు నేపాల్ సరిహద్దుపై భారీయెత్తున కేంద్రీకరించ బడ్డాయని సిక్కింమహారాజ్‌కుమార్ ఈ మధ్య చేసిన ప్రకటనను నేపాల్ విదేశీయాంగ మంత్రి నిన్న విమర్శించారు.

సిక్కిం మహారాజు తనదేశ సరిహద్దులపట్ల జాగ్రత్తగానుండుట మంచిదని, సిక్కింలోని నేపాలీయులహక్కులను గౌరవించాలని, నేపాల్ లో తమకు యేమైనా ప్రయోజనాలుంటే అడగవచ్చని ఆప్రకటనలోవుంది. కాని సిక్కింమహారాజు ప్రకటనను మాత్రం ఖండించలేదు.

.....

దభేల్‌చెక్‌పోస్టు సమీప గ్రామంలో బాంబుపేలి యిద్దరు బాలురమరణం

మరొక బాలునికి తీవ్ర గాయాలు

సూరత్, జన 31

జామన్‌లో దభేల్ చెక్‌పోస్టు సమీపాన దుంగర్ ఫాలియా గ్రామంలో నిన్న ఒకచేతి బాంబు ప్రేలి యిద్దరు పిల్లలు మరణించారని, ఒక పిల్లవాడు తీవ్రగాయాలకు గురయ్యాడని గత రాత్రి యిచటికి సమాచారమందింది.

ముగ్గురుపిల్లలు ఆడుకొనుచుండగా దొరికిన చేతిబాంబును యింటికి తీసుకవెళ్ళుతూ దారిలో భూమిపైకొట్టారని, తత్ఫలితంగా బాంబు ప్రేలి వెంటనే యిద్దరు మరణించారని తెలిసింది. చెక్‌పోస్టు ప్రాంతంలోమరోబాంబు గూడ ప్రేలినట్లు యిచటికి సమాచారమందింది.

.....

ప్రముఖ జైనాచార్యులు శ్రీ ఆత్మారాంజీ మృతి

లూధియానా, జన 31

అఖిలభారత జైనధర్మ సంఘాధ్యక్షులు, ప్రముఖ జైనాచార్యులు శ్రీ ఆత్మారాంజీ (81) నేటి తెల్లవారుజామున 2-30 గంటలకు మరణించారు.

శ్రీ ఆత్మారాంజీ దీర్ఘకాలంనుండి పిత్తాశయ రాచపుండుతో బాధపడుచుండిరి.

సమగ్రమైనగ్రామస్థుల కార్యక్రమం

హైదరాబాదు, విజయవాడ రేడియో కేంద్రాల సలహా సంఘం సిఫార్సులు

హైద్రాబాద్, జన 31

ఆకాశవాణి గ్రామస్థుల కార్యక్రమాలలో వివిధఅంశాలతో ఒక సమగ్రమైన కార్యక్రమాన్ని రూపొందించి 1962 మార్చిలో జరిగే రేడియో వారోత్సవాల సందర్భంలో ఒకగ్రామములో గ్రామ ప్రజల సమక్షంలో ప్రదర్శించాలనీ, ఆ గ్రామ ప్రజలలో కొందరికి ఆ కార్యక్రమంలోపాల్గొనే అవకాశమేర్పాటుచేయాలనీ ఆకాశవాణి హైద్రాబాదు, విజయవాడ కేంద్రాల గ్రామస్థుల కార్యక్రమాల సంయుక్త సలహాసంఘం సిఫార్సుచేసింది. ఆకార్యక్రమంలో జానపద గేయం, గ్రామస్థులకార్యక్రమాలలో మామూలుగా వుండే యితర అంశాలు వుండాలని కూడా తెలియ జేశారు.

సంయుక్త సలహా సంఘం సమావేశం యీవాళ ఆకాశవాణి హైదరాబాదు కేంద్రంలో స్టేషను డైరెక్టరు శ్రీ డి. ఎన్. దీక్షిత్ అధ్యక్షతన సమావేశమైనది. ఆకాశవాణి విజయవాడ కేంద్రం అసిస్టెంటు డైరెక్టర్ శ్రీ వి. బాలసుందరం కూడా హాజరైనారు.

అదిమవాస ప్రజలకోసం ఉద్దేశించిన కార్యక్రమాలలో పెడ్యూల్డు తెగల సంక్షేమంకోసం ప్రభుత్వం తీసుకుంటున్న వివిధ చర్యలకూ ప్రాముఖ్యం ఇవ్వాలనీ, జానపద గేయాలు, జానపద గాథలు, ఆంధ్రప్రదేశ్‌లోని వివిధ కొండజాతి తెగల ఆచార వ్యవహారాలను వివరించే కార్యక్రమాలు చేర్చాలని కూడా ఈ సంఘం సిఫార్సు చేసింది.

భావసమైక్యసాధనకు ఆకాశవాణి నిర్వహించే కృషిలో భాగంగా మహాప్రవక్తల నీతిబోధనలకు సంబంధించిన సుభాషితాలను గ్రామస్థులకు కార్యక్రమాలలో ఎక్కువ ప్రాధాన్యం ఇవ్వాలన్నది మరొక ముఖ్యసిఫార్సు. శ్రీ ఎం. ఎస్. రాజలింగం ఎం.ఎల్.ఎ; శ్రీ ఎస్.ఎ.పి. ప్రసాద్ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల అధికారులు యీ సమావేశానికి హాజరైనారు.

.....

డమ్మీ బ్యాలటు కాయితాల ముద్రణ

హైద్రాబాదు, జనవరి 31

ఓటింగ్ గుర్తింపు పద్ధతి క్రింద బ్యాలట్ కాయితాలపై అభ్యర్థుల పేర్లు వారి చిహ్నాలు ముద్రించవలసి వుంది. ఈ బ్యాలట్ కాయితాల ముద్రణ హైదరాబాదులోని ప్రభుత్వ ముద్రణాలయంలో ప్రారంభమై కొనసాగుతున్నదిఅభ్యర్థులుగాని, రాజకీయ పక్షాలుగాని తమ చిహ్నాలను పేర్లను డమ్మీ బ్యాలట్ కాయితాల ద్వారా ప్రజా బాహుళ్యంలో ప్రచారం చేసుకునే పక్షంలో వాటిని హైదరాబాదులోని ఎన్నికల ప్రధానాధికారికార్యాలయంనుంచి పొందవచ్చును. సెంట్రల్ రూమ్ నెం. 34888.

సూర్యాపేటమున్సిపాల్టీ

సూర్యాపేట, జన 31

సూర్యాపేట మున్సిపల్ ప్రెసిడెంటుగా డాక్టర్ కె. శ్రీనివాసస్వామి ఎన్నికయినాడు. రిటర్నింగ్ ఆఫీసర్ గోపాల్‌రావు ఈఎన్నికను జరిపాడు. ఉపాధ్యక్షునిగా కోటాటి రామారావు ఎన్నికయినాడు. ఈఇద్దరు కాంగ్రెస్ అభ్యర్థులు.

శ్రీశైల దేవాలయపునరుద్ధరణ

తాడేపల్లిగూడెం, జన 31

పాలకొల్లులో హిందూమత దేవాదాయ కమిషనర్ శ్రీ పైడి లక్ష్మయ్యకు తూర్పు పశ్చిమ గోదావరి జిల్లాల దేవాలయాల మిగులు నిధుల నుండి సేకరింపబడిన రు. 225 వేలు శ్రీశైల దేవాలయ పునరుద్ధరణకై ఇవ్వబడింది.

కెన్నడీతో శ్రీ జి. కె. నెహ్రూ భేటి

కాశ్మీర్ సమస్యపై 80 నిమిషాల పాటు చర్చ

వాషింగ్‌టన్, జన 31

కాశ్మీర్ సమస్యపై ప్రధాని శ్రీ నెహ్రూ కెన్నడికి వ్రాసిన లేఖను అందజేసినతర్వాత భారత రాయబారి శ్రీ బి.కె. నెహ్రూ కెన్నడితో నిన్న 80 నిమిషాలపాటు కాశ్మీర్‌ను గూర్చి చర్చించారు.

వివాద పరిష్కారానికి రెండు దేశాలమధ్య నేరుగా సంప్రదింపులు జరుపుటకు లేక వివాదంతో సంబంధం లేని మూడవపార్టీ తమ పలుకుబడిని ఉపయోగించుటకు ప్రధాని సుముఖతను వెల్లడించారు.

శ్రీ బి. కె. నెహ్రూ కెన్నడికి కాశ్మీర్ పరిస్థితుల నన్నిటినీ వివరించినా కెన్నడి మాత్రం యేవిధమైన మాట యీయలేదు. అయినా రెండు దేశాలు శాంతియుతంగా వుండాలని ఆయన ఆకాంక్ష.

ఆలిండియా పోలీస్ గేమ్స్

త్రివేంద్రం, జనవరి 31

తొలి సెమి ఫైనల్స్‌లో బెంగాల్ పోలీసు జట్టును ఓడించి ఆంధ్రప్రదేశ్ పోలీస్ జట్టు ఆలిండియా పోలీస్ గేమ్స్‌లో వాలీబాల్ ఛాంపియన్ షిప్ ఫైనల్స్‌లో ప్రవేశించింది.

దిహైద్రాబాద్ పాలిటెక్నిక్
ఖుర్షీద్‌జా బారాదరి
షాహగంజ్ హైద్రాబాద్ (ఆం. ప్ర)
1962 ఫిబ్రవరి 20 వ తేదీలోగా ప్రిన్సిపాల్‌కు అందునటుల ఈ దిగువ ఉద్యోగములకై అభ్యర్థులనుండి దరఖాస్తులు కోరబడుచున్నవి:-

	స్థానము	స్కేలు
1. మెకానికల్ ఇంజనీరింగ్‌లో అసిస్టెంట్ లెక్చరర్	1	రు. 280 - 500 అదనముగా అలవెన్సులు
2. సివిల్ ఇంజనీరింగ్‌లో అసిస్టెంట్ లెక్చరర్	1	రు 280 - 500 అదనముగా అలవెన్సులు
3 ఫిజికల్ డైరెక్టర్	1	రు. 100 - 200 అదనముగా అలవెన్సులు

యోగ్యతలు:- మొదటి ఒకటి. రెండు ఉద్యోగములకై ఆ సబ్జెక్టులలో కనీసం సెకండ్ క్లాస్ డిగ్రీ అయినా కలిగి ఉండాలి. మూడవ ఉద్యోగమునకై అభ్యర్థి ఇంటర్ మీడియెట్ ప్యాసయి ఫిజికల్ ఎజుకేషన్‌లో డిప్లొమా కలిగిఉండాలి వివిధ ఆటలలో ప్రత్యక్ష అనుభవం ఉండాలి.
రిటైర్డు వ్యక్తులుగూడా అప్లయి చేయవచ్చును.
ఇట్లు
ప్రిన్సిపాల్

పాక్ మంత్రివర్గంలో మార్పు

ఫైనాన్సుమంత్రిగా అబ్దుల్ ఖాదిర్ నియామకం

కరాచీ, జన 31

పాకిస్తాన్ నేషనల్ బ్యాంకు మేనేజింగుడైరెక్టర్ శ్రీ అబ్దుల్ ఖాదిర్ పాకిస్తాన్ నూతన ఫైనాన్సుమంత్రిగా నియమింపబడినాడని నిన్న యిచట అధికారిత్యా ప్రకటించబడింది.

ఫయినాన్స్ మంత్రిత్వాన్ని ఫయినాన్స్, ఆర్థిక వ్యవహారాలశాఖలుగా విభజించారు. ఆర్థిక వ్యవహారాలశాఖను ప్రెసిడెంట్ అయూబ్ ఖాన్ స్వయముగా స్వీకరించారు. యింతవరకు ఫయినాన్స్ మంత్రిగా ఉన్న మహమ్మద్ షోయిబ్ ఆర్థికసమన్వయ మంత్రిగా వ్యవహరిస్తారు. ప్రపంచ బ్యాంకులో బాధ్యతలను స్వీకరించుటకు వెళ్ళేవరకు షోయిబ్ ఈపదవిలో ఉంటారు.

నూతన రాజ్యాంగంక్రింద జనరల్ యెన్నికలు జరిపిన తర్వాత ప్రెసిడెంట్ అయూబ్ ఖాన్ మంత్రివర్గాన్ని మే నెలలో ఏర్పాటు చేస్తారట. కనుక అంతవరకు షోయిబ్ ప్రపంచబ్యాంకుకు వెళ్ళరు. షోయిబ్ ప్రపంచ బ్యాంకులో ఒకవోదాను కలిగి ఉండుటే గాక అమెరికాలో పాక్ రాయబారిగా కూడ నియమింపబడుతారట.

మహాకవి గురజాడ శతజయంత్యుత్సవము

శాయంపేట, జన 31

శాయంపేటలోని శ్రీ రవీంద్ర గ్రంథాలయములో శ్రీ మహాకవి గురజాడ అప్పారావుగారి శత జయంత్యుత్సవము జనవరి 16 న మహావైభవముగా జరుపబడెను.

ఉదయం ప్రభాత ఫేరీ తీయబడినది. గ్రంథాలయంవద్దగ్రంథాలయ అధ్యక్షులు శ్రీ వలువదాసు వెంకటమల్లయ్యచే పతాకావిష్కరణగావించబడినది తర్వాత ప్రచారకార్యక్రమం మరియు పుస్తకాలు విరాళాలు సేకరించబడినవి. వివిధ విషయములందు అమరకవి గురజాడ మహాకవికి సంబంధించిన వ్యాసరచన, సాంస్కృతిక పోటీలు నిర్వహింపబడినవి.

సాయంత్రము మహాకవి గురజాడ పటమును ఎడ్లబండియందు అలంకరించి శోభాయమానముగా బాజాభజంత్రీల వాద్యములతో, నినాదాలతో "ఆంధ్ర జాతీయ గీతము"ను ("దేశమును ప్రేమించుమన్నా") ఆలాపించుచు వందలాది జన సమూహముతో బ్రహ్మాండముగా ఊరేగింపు తీయబడినది. రాత్రి సభాకార్యక్రమ మారంభమై పుర ప్రముఖులు సారస్వతాభిమానులు, కళాప్రియులు బహుళ సంఖ్యలో పాల్గొన్నారు. సభకు శ్రీ పి. ధర్మారెడ్డి (ప్రాంతీయపంచాయతీసమితి ప్రెసిడెంటు) అధ్యక్షత వహించిరి. ఆంధ్రజాతీయ గీతాలాపనతో సభా కార్యక్రమమారంభమైనది. శ్రీ సామల వీరేశం (గ్రామ పంచాయతీ ఉపసర్పంచ్‌గారు) స్వాగతోపన్యాసమిచ్చిరి. శ్రీ బి. భీమరావు (పర్కాల బి.డి.ఓ) ప్రారంభోపన్యాసము చేసిరి. శ్రీ మొకిరాల ముత్తయ్య శ్రీ ఆరుట్ల భాష్యాచారి, శ్రీ పి. రాజమౌళి, శ్రీ కె. కోనంగి, శ్రీ యం. డి. ఖాసిమ్‌గారలు శ్రీ గురజాడ అప్పారావును గూర్చి వారివారి భావములను స్పష్టపరచిరి. శ్రీ పి. ధర్మారెడ్డి (ప్రెసిడెంటు)చే వ్యాసరచన సాంస్కృతిక పోటీలలో నెగ్గినవారికి బహుమతులు ప్రదానం చేసి తర్వాత తమఅమూల్య అభిప్రాయం వెల్లడించిరి.

తదనంతరం శ్రీ సామల ఉప్పలయ్య గ్రంథాలయ కార్యదర్శిగారి వందన సమర్పణతో కార్యక్రమముముగిసింది.

ఆంధ్రా బ్యాంకు దావాలు

బందరు, జన 31

ఆంధ్రాబ్యాంకు తరపున హాజరైన వకీలుగారి కోరికపైన డిస్ట్రిక్టు మునసబు శ్రీమతి టి. కోటమ్మారెడ్డిగారు దావానున్నూ. దానికి సంబంధించిన పిటిషన్‌లు కలిపి విచారించుటకు ఫిబ్రవరి 9 వ తేదీకి వాయిదావేసిరి.

అవనిగడ్డలో తిరిగి మునసబ్‌కోర్టు స్థాపన విషయమును పురస్కరించుకొని హైకోర్టు చేసిన ఉత్తరువులపై జిల్లా జడ్జీగారు తిరిగి అవనిగడ్డలో మునసబ్‌కోర్టుకు ప్రారంభోత్సవము చేశారు.

ఈ అవనిగడ్డ కోర్టుగురించి బందరు న్యాయవాది సంఘంతరపున అవనిగడ్డలో తిరిగి మునసబ్‌కోర్టు పెట్టగూడదని హైకోర్టులో రిట్ పిటిషన్ దాఖలు చేయడం, ఆ రిట్ పిటిషను హైకోర్టు జడ్జీగారు కొట్టి వేయడము, దానిపైన ఫుల్ బెంచికిఅప్పీలు చేయడం, అక్కడగూడ ఆ పిటిషన్ నిరాకరించబడడం, దానిపైన సుప్రీం కోర్టుకు వెళ్ళుటకు లీవు (అనుమతి) కొరకు అడగడం, అదికూడా త్రోసివేయబడడం మొదలయిన విషయాలు పాఠకులకు తెలిసిన విషయమే.

ప్లవ సం॥ పుష్య బ॥ పంచదశి
సా 4-32 జ్యేష్ఠ వ 8 9
రా వ 10-45 మొ: 12-16 వరకు
(శాలివాహన శకము: 12-11-1883)
1-2-1962 గురువారము

"పరమ బ్రహ్మ మ భూతోత్కరమం గలి గించు మిం గుడా నిష్క్రియతాస్ఫురితం బయ్యును బ్రకృతి స్ఫురణను శబలత్వ మొంది పురుషవరేణ్యా."

—భారతము (శాంతి)

గోలకొండపత్రిక
ఫోన్. నెం. 35280
1 ఫిబ్రవరి 1962
గురువారము

ఎన్నికల రంగము - స్వతంత్రులు

(2)

మన రాష్ట్రపు ఎన్నికల రంగములో మూడు నూర్లకు పైగా స్వతంత్రులు పోటీ చేయుచున్నారు. అనగా యెన్నుకోవలసిన మొత్తము స్థానాలకన్న స్వతంత్రులసంఖ్య యెక్కువగా నున్నదన్నమాట. ఒక్కొక్క స్థానానికి ఒకరికన్న యెక్కువ అభ్యర్థులు స్వతంత్రులుగా పోటీ చేయుచున్నారని చెప్పవచ్చును. ఈ స్వతంత్రులలో సుమారు డెబ్బది మంది కాంగ్రెసు టికట్లు తమకుదొరకనందున సంస్థపై తిరుగుబాటు చేసినవారు. "టికట్లు దొరికినచో కాంగ్రెసు; దొరుకక పోయినచో కాంగ్రెసు కాదు" అని భావించి పదవులకై ప్రాకులాడు యీ మహాశయులకు దేశక్షేమము కాని, జాతి శ్రేయస్సు గాని యెంత మాత్రము అవసరము లేదని వేరుగా చెప్పవలసిన అవశ్యకతలేదు. ఇంతకుపూర్వము జరిగిన యెన్నికలసందర్భములో కలిగిన అనుభవమును గూడ యిప్పుడు దృష్టిలో నుంచుకొనవలసియున్నది. టికట్లు కొరకు వీరు యెంత తహ తహ లాడినారో యెన్నికల తరువాత కాంగ్రెసులో చేరుటకు అంత తహ తహ లాడిన సంగతి అందరికి తెలిసియేయున్నది. అంతే కాదు కాంగ్రెసులో పునఃప్రవేశము గావించిన తెల్లవారి నుండియే పదవులకై ప్రాకులాడు సత్యమునుగూడ అందరికి తెలిసియేయున్నది. ఓటర్లు యీసంగతులను యెంతమాత్రమును మరచిపోజాలరు.

ఈ స్వతంత్రులలో కొంత మంది కమ్యూనిస్టుపార్టీ సహాయ సహకారాలతో పోటీ చేయుచున్నారు. పేరుకు స్వతంత్రులయినప్పటికిని నిజానికి వీరు కమ్యూనిస్టుపార్టి క్రమశిక్షణకు లోబడినవారు. ఈ సారి యెన్నికలలో కమ్యూనిస్టుపార్టీ వారు తమకు టికట్లు యీయనందుననో లేక తమను బలపరచనందుననో యెదురుతిరిగి స్వతంత్రులుగా పోటీ చేయుటయో లేక స్వతంత్రులను బలపరచుటయో ప్రధానోద్దేశముగా గలిగి రంగములోనికి దిగినవారు కొందరుగలరని వినుచున్నాము. మిగిలిన స్వతంత్రులు చాలమంది యేదోవిధముగ శాసన సభలో ప్రవేశించుటకు తాపత్రయ పడువారు. ఈప్రవేశానికొరకు వారికి సాధనము యెటువంటిదైనను అభ్యంతరములేదు. ఎవరితో పొత్తుకలుపుకొనుటకైనను వారు సంసిద్ధులే.

గడచిన రెండు సాధారణ యెన్నికలలో కొంతమంది స్వతంత్రులు అక్కడక్కడ పోటీ చేసి విజయము పొందినారు. ఒక్క పర్యాయము స్వతంత్రుడుగా గెలుపొందినవ్యక్తి మరొక పర్యాయము అదేస్థానములో నిలచిన నిదర్శనాలు చాలా తక్కువగా నున్నవి. ఈ వాస్తవమును ఓటర్లు ప్రత్యేకముగా గమనించవలసి యుండును. శాసనసభలో ప్రవేశించిన మరునాటినుండియే అధికార పక్షములో చేరడానికి తాపత్రయపడి రకరకాల బేరాలు కొనసాగించిన ఉదాహరణలను యెన్నింటినైనను చూపవచ్చును. తమ నియోజక వర్గాలలో యీ స్వతంత్రుల స్థానము యేమిటి? వీరుగావించిన నిర్మాణాత్మక కృషి యేమిటి? అను ప్రశ్నలు సమాజముగా ఉత్పన్నమగుచున్నవి. ఈ ప్రశ్నలకు సమాధానాలు నిస్సందేహముగా శూన్యమనియే చెప్పవలసియుండును. గడచిన పదిసంవత్సరాలలో స్వతంత్రులు కొందరు శాసనసభలో ప్రవేశించినారు. స్వతంత్రులుగా వీరు సాధించిన దేమి యను ప్రశ్నకు సమాధానమును ఆలోచించవలసియుండును. శాసనసభ్యులైతి మను సంతృప్తిని పొందుటతప్ప వీరి వలన దేశానికిగాని, జాతికి గాని గలిగినమేలు నిండు సున్నయని నిస్సంశయముగ చెప్పవచ్చును. ఇటువంటి వారినుండి శాసన సభలను రక్షించవలసిన బాధ్యత ఓటర్లమీద గలదు.

ప్రజాస్వామిక వ్యవస్థలో స్వతంత్రులకు యెటువంటి స్థానమును లేదు. ఈ స్వతంత్రులను ఎన్నికల రంగమునుండి తొలగించుటకు అన్ని రాజకీయ పక్షాలు ప్రయత్నించవలసియుండును. ప్రజాస్వామికమును సక్రమముగాను, విజయవంతముగాను నిర్వహించుటకొరకు సువ్యవస్థితమైన రాజకీయ పక్షాలు మిక్కిలి అవసరము. స్వతంత్రుల వలన ప్రజాస్వామికానికి అపారమైనహాని కలుగగలదు. స్వతంత్రుల రాజకీయ ఆశయాలు యేమిటి అని ప్రశ్నించుకొన్నప్పుడు మనము చెప్పగలిగిన సమాధానమొక్కటే; అవకాశవాదము, పదవీ వ్యామోహము అన్నవే స్వతంత్రుల ఆశయాలు. దేశక్షేమమును, జాతి శ్రేయస్సును తమ స్వార్థప్రయోజనాలకొరకు బలిదానము గావించువారు స్వతంత్రులు. స్వతంత్రుల శబ్దకోశములో ప్రతి పుట మీద కనుపించు శబ్దమొక్కటే; అదియే స్వార్థము. స్వతంత్రులకు ఓటు నిచ్చుట దేశానికి ద్రోహము గావించుట; ప్రజాస్వామికమును భగ్నపరచుట; వ్యక్తుల స్వార్థాలకు దేశప్రయోజనాలను బలిగావించుట. స్వతంత్రులకు యిచ్చు ఓటు సర్వవిధాలావ్యర్థమైనది. కావున ఓటర్లు యీ సత్యములను గమనించి స్వార్థపరాయణులైన స్వతంత్రులకొరకు తమ ఓటు దుర్వినియోగము గాకుండునట్లుగ జాగ్రత్త వహించగలరని ఆశించుచున్నాము.

...—

సాయుధ దళాల వార్తలు

న్యూఢిల్లీ, జన 31

12 వ రిపబ్లిక్ దినోత్సవ సన్నాహాలతో భారతరాజధాని కోలాహలంగా

కాశ్మీర్ సమస్య పరిష్కారానికి ప్లెబిసైట్, మధ్యవర్తిత్వం

అంగీకరించుట జరుగదని శ్రీ కృష్ణమీనన్ స్పష్టీకరణ

బొంబాయి, జన 31

కాశ్మీర్ భవిష్యత్తును నిర్ణయించేందుకై ప్రజాభిప్రాయ సేకరణ, మధ్యవర్తిత్వాలకు తావులేదని కేంద్ర రక్షణ మంత్రి శ్రీ వి. కె. కృష్ణ మీనన్ చెప్పారు.

దేశంలో సమర్థవంతమైన ప్రభుత్వమున్నదిగనుక కాశ్మీర్ భవిష్యత్ నిర్ణయానికి ప్రజాభిప్రాయసేకరణఅనుప్రశ్నే వుదయించదని నిన్న ఇచటబొంబాయి ఆంధ్రమహాసభ ఆధ్వర్యమున మృత వీరులదిన సందర్భంగా యేర్పాటు చేయబడిన సమావేశంలో శ్రీ మీనన్ అన్నారు.

ప్రజాభిప్రాయ సేకరణ, మధ్యవర్తిత్వమునకు తావిచ్చిన దురాక్రమణదారుకు, దురాక్రమణకు గురైనవారికి సమానస్థాయి కల్పించినట్లు అవుతుంది. నేడు ప్రపంచంలోని నిష్పాక్షిక మధ్యవర్తిత్వం వహించగల దేశమేదీలేదు గనుక మధ్యవర్తిత్వం కూడ పిలుకాదు.

పాకిస్తాన్, దాని స్నేహదేశాలు భద్రతా మండలిలో కాశ్మీర్ సమస్యను చర్చకుతెచ్చు ప్రయత్నాలను ప్రస్తావించి గత నాలుగైదు సంవత్సరాలనుండి పాకిస్తాన్ వాదానికనుకూల వాతావరణమే కన్పించనప్పుడు అది భద్రతామండలిలో తిరిగి ప్రస్తావించుకొనుట వింతగాయుందని శ్రీ మీనన్ తెలిపారు. ఈ 5 సంవత్సరాల వ్యవధిలో జరిగిందంతా పాక్ చేయుద్ధ విరమణరేఖ ఉల్లంఘనలు, దురాక్రమణలు గత కొన్ని సంవత్సరాలనుండి పాకిస్తాన్ కాశ్మీరులో హత్యలు, దోపిడీలు మొదలైనవాటిని జరిపిందన్నారు రక్షణ మంత్రి.

శాంతివి కాంక్షించి భారతదేశము భద్రతామండలికి వెళ్ళింది. అందుకే యుద్ధవిరమణకుగూడ అంగీకరించింది. కాని యుద్ధవిరమణ రేఖను సరిహద్దు రేఖగా యనుకొనుట భారతదేశానికి ఒక విధంగా నష్టమేనని శ్రీ మీనన్ తెలిపారు.

కాశ్మీర్ దేశమంతా న్యాయంగా చూస్తేభారతఅంతర్భాగమే. అయినా ఒకప్పుడు భారతదేశం ప్రజాభిప్రాయ సేకరణకుఅంగీకరించిందంటే దానితో పాటు యెన్నోషరతులు విధించింది. కాని అట్టిషరతులను పాక్ అంగీకరించనందున ఆ వుద్దేశానికి స్వస్తిచెప్పుట జరిగింది.

సంప్రదింపుల ద్వారాపరిష్కారము చేసుకోవాలని పాక్ ప్రతినిధి చేసిన సూచనను అంగీకరిస్తాం కాని సంప్రదింపులద్వారా కాశ్మీర్ భూభాగాన్ని మాత్రము వదలుకోజాలమని మీనన్ స్పష్టీకరించారు. ఈ సందర్భమున శ్రీ మీనన్ పాక్ చర్యలను యెన్నిటినో వివరించారు.

అంత్యతమున గాంధీజీ సిద్ధాంతాలను పాటించాలని శ్రీ మీనన్ సభికులను కోరారు. .....

చింతపల్లి శాసనసభా నియోజకవర్గంలో పాతపద్ధతి ఓటింగు

జమ్ము-కాశ్మీరు,మణిపూర్ లలో గూడ అదేపద్ధతి

న్యూఢిల్లీ, జన 31

వచ్చే ఎన్నికలలో జమ్ము కాశ్మీరు రాష్ట్రంలో పాతఓటింగు పద్ధతి అనుసరించబడుతుంది. అలాగే ప్రతి అభ్యర్థికీ ఒక్కొక్క ప్రత్యేక బాలట్ పెట్టెవుంటుంది.

ఆంధ్రప్రదేశ్‌లో చింతపల్లి శాసనసభా నియోజకవర్గంలో కూడా పాతపద్ధతి ప్రకారమే ఓటింగుజరుగుతుంది తక్కిన అన్ని నియోజకవర్గాలలోనూ గుర్తింపుపద్ధతి ఓటింగే.

గుజరాత్, పంజాబు రాష్ట్రాలలో కొన్ని పార్లమెంటు, శాసనసభానియోజకవర్గాలలోనూ, మణిపూర్ లోనూ పాతఓటింగుపద్ధతేఅనుసరించబడుతుంది

దేశంలో తక్కినరాష్ట్రాలలోనూ, కేంద్ర పాలిత ప్రాంతాలలోనూ గుర్తింపుపద్ధతి ప్రకారం ఓటింగుజరుగుతుంది. బాలట్ పత్రంపైన పోటీ చేసే అభ్యర్థుల పేర్లూ వాటి ప్రక్కవారి చిహ్నాలూ వుంటాయి. తాము ఎవరికి ఓటుచేయదలచుకున్నారో వారిచిహ్నానికెదురుగా ఓటర్లు గుర్తుపెట్టాలి. ఇదే గుర్తింపుపద్ధతి ఓటింగు. ఈపద్ధతిక్రింద ఒకే బాలట్ పెట్టె వుంటుంది. దానిని పోలింగు కేంద్రంలో పలుగాళ, అందరికీ కనిపించేటట్లు ప్రిసైడింగు ఆఫీసరుకు ఎదురుగా వుంటుంది.

—

కుటుంబనియంత్రణకు ప్రత్యేకమంత్రి

అనవసరమని శ్రీ సి. డి. దేశ్‌ముఖ్ అభిప్రాయం

నాగ్పూర్, జన 31

కుటుంబ నియంత్రణపై మొదలియార్ కమిషన్ సమర్పించిన నివేదికను అమలుపరచిన నానాటికి విస్తృతమగుచున్న మంత్రాంగ కుటుంబాలను యింకా విస్తరింపబాల్సిరాగలదని మాజీ ఆర్థిక మంత్రి శ్రీ సి. డి. దేశ్‌ముఖ్ అన్నారు.

కుటుంబ నియంత్రణకై ప్రత్యేక మంత్రిని నియమించాలని మొదలియార్ కమిటీ సిఫార్సు చేసింది. అందుకు బదులు విస్తృతాధికారాలతోఒక సంఘాన్ని యేర్పాటు చేయుట ఉచితమని ఆయన అన్నారు.

—

ఢిల్లీ కేంద్రం నుంచి అదనముగా "వివిధ భారతి" కార్యక్రమాల ప్రసారం

న్యూఢిల్లీ, జనవరి 31

1962 జనవరి 28 నుంచి ఆకాశవాణి ఢిల్లీ-సి కేంద్రం ఆది వారాలు, శలవురోజులు మినహాగా ఇతర అన్ని రోజులలో మధ్యాహ్నం 2 గంటల నుంచి 3 గంటలవరకూ -వివిధభారతి- కార్యక్రమాలను ప్రసారం చేస్తుంది ఆదివారాలు, శలవుల రోజులలో మధ్యాహ్నం 3-30 గంటల వరకూ పొడుగింపు -అప్నాఘర్- కార్యక్రమముకూడా ప్రసారం చేస్తారు. ఈ కార్యక్రమాలను 219 మీటర్లపై వినవచ్చును. ఢిల్లీ కేంద్రం నుంచి వివిధ భారతి కార్యక్రమాలు లోగడే ఉదయము 7-30 నుంచి 9-00 వరకూ సాయంత్రం 6-30నుంచి రాత్రి 8-15 వరకూ ప్రసార మవుతున్నాయి.

హిందీ ప్రమాణపత్ర వితరణోత్సవము

హైద్రాబాదు మేయరుచే

హైద్రాబాదు, జనవరి 31

ది- 27-1-62 సాయంత్రం దక్షిణ భారత హిందీ ప్రచారసభ ఆంధ్రా హైద్రాబాదు కార్యాలయ ఆవరణలో డాక్టర్ రామనిరంజన్ పాండే, ఉస్మానియా విశ్వవిద్యాలయ హిందీ విభాగాధ్యక్షుల అధ్యక్షతన యీనెల 21 వ తేదీ సాయంత్రం హిందీ ప్రేమీ మండలి, (హైద్రాబాదు) ఆధ్వర్యమున హిందీ ప్రమాణపత్ర వితరణోత్సవము జరిగినది హైద్రాబాదు కార్పొరేషన్ మేయరు శ్రీ శ్రీ రామ మూర్తి నాయుడు, గత సంవత్సరం ఫిబ్రవరి, ఆగస్టులలో దక్షిణ భారత హిందీ ప్రచారసభ జారిచే నిర్వహింపబడిన హిందీ ప్రాథమిక పరీక్షలు ప్రాథమిక మధ్యమ, రాష్ట్రభాష పరీక్షలలో ఉత్తీర్ణులయిన విరిజార్థులకు యోగ్యతా పత్రములను వితరణ చేసిరి. యోగ్యులయినవారికి బహుమతుల నిచ్చిరి.

ప్రార్థనానంతరం ఆంధ్రసభ కార్యదర్శి లక్ష్మీనారాయణ శర్మగారు సభికులకు స్వాగతం చెబుతూ హిందీ ప్రచార కార్యక్రమమును వివరించిరి.

అధ్యక్షులు డాక్టర్ రామనిరంజన్ పాండే హిందీ భాషావశ్యకతను వివరించూ జాతీయతను, స్వాతంత్ర్యమును పరిరక్షించుకొనుటకు జాతీయ భాషయగు హిందీని ప్రాంతీయ భాషలను తప్పనిసరిగ అభ్యసించవలసినదిగా ప్రబోధిస్తూ పిన్నలు, పెద్దలు ఎంతో ఉత్సాహంగా హిందీని అభ్యసించు చున్నందుకు వారినభినందించిరి.

మేయర్ శ్రీ రామమూర్తి నాయుడు రాష్ట్రభాషయగు హిందీని మనమందరము అభ్యసించుట అవసరమనియు, అంతర్జాతీయ భాషగా యున్న ఆంగ్లమును విస్మరింపరాదని వక్కాణించిరి. శ్రీవివేకానందస్వామి, రవీంద్రనాథ్ ఠాగూర్ మొదలగు పెద్దలు ఆంగ్లముద్వారా మన ఔన్నత్యమును, సంస్కృతిని ఖండ ఖండములకు తెలియజేసిరి. మన భావమును అభివ్యక్తము చేయుటకు భాష యే సాధనము తెలుగుభాషకు సంస్కృతమునకు సన్నిహితమయిన సంబంధము గలదు. గాన సంస్కృత భాషా జన్యమయిన హిందీనిఅభ్యసించుట తెలుగు వారికే గాక దక్షిణాది వారికందరికీ ఎంతో సులభము అన్నారు. హిందీ ప్రచారకులను, హిందీనిప్రోత్సహించుచున్నవారిని, అభ్యసించు చున్నవారిని అభినందించిరి.

దక్షిణభారత హిందీ ప్రచార సభ మద్రాసు కార్యకారిణీ సమితి అధ్యక్షులు శ్రీడి శ్రీనివాసఅయ్యంగార్ దక్షిణ భారతంలో హిందీ ప్రచార కార్యక్రమాన్ని వివరిస్తూ హిందీని అభ్యసించుటలో పురుషులకంటెస్త్రీలే ముందంజ వేయుచున్నారనిరి.

ప్రేమిమండలి కార్యదర్శి శ్రీ చవాకుల నరసింహమూర్తి ప్రేమ పూర్వకముగానే హిందీ ప్రచారము అభివృద్ధిచెందగలదనీ, బలాత్కారముగ పనినీ సాధించ జాలదనీ చెపుతూ మండలిపక్షమున హైద్రాబాదు నగరములో విజయనగరకాలనీ, మఱ్ఱిపేట కాలనీ, ఎర్రమ్ మంజిల్ కాలనీ, సనత్‌నగర్, నల్లకుంటా సుల్తాన్ బజారు కేంద్రములలో ఏప్రిల్ నుండి ఉచిత హిందీతరగతులను నడుపుటకు మండలి కార్యవర్గము నిర్ణయించిందని తెలిపిరి.

ధన్యవాదముల అనంతరం జాతీయ గీతం "జనగణ మన"తో సభ ముగిసినది

—...

3వఅఖిల భారత గ్రంథాలయ సభలు

కలకత్తాలో ఫిబ్రవరి 12,13లలో

విజయవాడ, జనవరి 31

ఇండియన్ లైబ్రరీల అసోసియేషన్ ఆధ్వర్యాన వచ్చేనెల 12, 13వ తేదీలలో 13వ అఖిలభారత గ్రంథాలయ మహాసభలు కలకత్తాలో జరుగుతాయి. దీనికి తోడుగ సర్వసభ్య సమావేశము. బిబ్లియోగ్రాఫికల్ అగ్రనైజేషన్, కంట్రోలుకు సంబంధించిన సదస్సు యేర్పాటు చేయబడినవి.

ఇండియన్ లైబ్రరీ అసోసియేషన్ సభ్యులంతా యీ మహాసభలకు సదస్సుకు ప్రతినిధి రుసుము చెల్లించకుండానే హాజరుకావచ్చు. దీనిలో పాల్గొన తలచు సంఘ సభ్యులు గ్రంథాలయ సంస్థల ప్రతినిధులు యీసందర్భములో అఖిలభారత గ్రంథాలయ సంఘ కార్యదర్శికి వ్రాయ వచ్చు వీటిలో సభ్యులుకానివారు ప్రతినిధి రుసుము చెల్లించి సభలలో పాల్గొనవచ్చు. ఈ సభలలో పాల్గొనుటకు కలకత్తా వెళ్ళకోరువారు రైల్వేచార్జీలలో కన్సెషన్ సౌకర్యము పొందేవీలు కల్పించబడినది రైల్వే కన్సెషన్ మొదలైన వివరాలకు ఇండియన్ లైబ్రరీ అసోసియేషన్ కార్యదర్శి వి. రామకృష్ణా మిషన్ కల్చరల్ ఇన్‌స్టిట్యూట్ డోల్ పార్కు కలకత్తా 29కి వ్రాయాలి. ఈ రాష్ట్రమునుంచి వెళ్ళేవారు వివరాలకు ఆంధ్ర ప్రదేశ్ గ్రంథాలయ సంఘ కార్యదర్శి పడమట విజయవాడకు వ్రాయాలి

సమితిచే ఆఫ్రేషియా తీర్మానామోదం

అంగోలా ప్రజలకు అధికారమిచ్చేందుకై చర్యలు తీసుకోవాలని పోర్చుగీసుకు విజ్ఞప్తి

న్యూయార్కు, జన 31

అంగోలాలో అధికారాన్ని ప్రజలకు దత్తం చేయు నుద్దేశముతో విస్తృతముగా సర్దుబాటు చర్యలు తీసుకోవాలని సమితి సర్వసభ్య సమావేశం పోర్చుగల్‌ను కోరింది.

అంతకుముందులిస్బన్‌పై అంతలను విధించాలని ప్రవేశపెట్టబడిన తీర్మానం త్రోసివేయబడింది. అంగోలా ప్రజలు స్వాతంత్ర్యం పొందుటకు సంపూర్ణ హక్కులు కలిగియున్నారను తీర్మానాన్ని సమితి నిన్న అత్యధిక మెజార్టితో ఆమోదించింది.

అంగోలా ప్రజలపై సైనికచర్యలు తీసుకుంటూ వారి నణచుటకు ప్రయత్నించుటను, మానవ హక్కులను, స్వాతంత్ర్యాన్ని వారికి లభ్యంకాకుండాచేయుటను నిరసిస్తూఅట్టి చర్యలకు వెంటనే స్వస్తి చెప్పాలని పోర్చుగీసు అధికారులను తీర్మానం కోరింది.

ఎచ్చట నిర్బంధంలో నున్నా సరే అంగోలా రాజకీయ ఖైదీలందరినీ వెంటనే విడిచిపెట్టాలని తీర్మానం ద్వారా లిస్బన్‌ను అభ్యర్థించుట జరిగింది- అంగోలా ప్రజలను అణచుటకు పోర్చుగీసులు ప్రయత్నించిన సభ్య దేశాలు సహాయపడకూడదని ఆతీర్మానములో కోరవైనది-

పెక్కు ఆఫ్రేషియా దేశాలు ప్రతిపాదించిన పై తీర్మానానుకూలముగా 99 ఓట్లు వచ్చాయి- స్పెయిన్, దక్షిణ ఆఫ్రికా వ్యతిరేకంగా ఓటు చేశాయి- ఫ్రాన్సు ఓటులో పాల్గొనలేదు. పతంరోజులనుండి జరిగిన చర్చలలో అసలు పోర్చుగల్ పాల్గొనదేలేదు- తీర్మానంపై చర్చ ప్రారంభమైన రోజే పోర్చుగల్ వాక్ అవుట్ చేసింది-

—

అంతర్జాతీయ గోధుమ ఒడంబడిక

జెనీవా సమావేశానికి భారత ప్రతినిధివర్గం

న్యూఢిల్లీ, జనవరి 31

జెనీవాలో ఐక్యరాజ్యసమితి ఆధ్వర్యాన నేడు ప్రారంభమైన గోధుమ వ్యవహారాల సమావేశానికి వెళ్ళే భారత ప్రతినిధివర్గానికి కేంద్ర ఆహార శాఖ డైరెక్టరు జనరలు శ్రీ పెచ్. లాల్ నాయకత్వము వహించారు. కేంద్ర ఆహారశాఖకు చెందిన శ్రీ బి- ఎ- సాహానీ, పిండిమరల పరిశ్రమకు చెందిన శ్రీ ఎన్. పి. విశ్వానీ ఇతర సభ్యులు.

1962 జూలైలో అంతమయ్యే మూడేళ్ళ గడువుగల ఒప్పంద ప్రస్థానములో కొత్త అంతర్జాతీయ గోధుమ ఒడంబడిక విషయములో ఈ సమావేశము సంప్రదింపులు జరిపుతుంది. గోధుమను దిగుమతి చేసుకునే ప్రధాన దేశాలలో ఒకటైన భారత దేశానికి యీసమావేశము నిర్ణయాలపట్ల విశేషాసక్తి ఉంది. గోధుమను దిగుమతి చేసుకునే ప్రధాన దేశాలలో బ్రిటన్, బ్రాజిల్, జపానులు కూడా ఉన్నాయి. ఎగుమతిచేసే ప్రధాన దేశాలలో అమెరికా, కెనడా, ఆస్ట్రేలియా, అర్జెంటైనా, ఫ్రాన్సు.

.....

ఆరోగ్యమంత్రులసంఘం సిఫార్సులు

కేంద్ర ఆరోగ్య సమితిచే పరిశీలన

బొంబాయి, జనవరి 31

దేశములో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల కార్యక్రమాన్ని సమీక్షించేందుకు కేంద్ర ఆరోగ్య సమితి నియమించిన ముగ్గురు సభ్యుల సంఘము ఇక్కడ రెండు రోజులపాటు సమావేశమై సిఫార్సులు చేసింది.

ఈ సంఘానికి మద్రాసు రాష్ట్ర ఆరోగ్య శాఖామంత్రి శ్రీ మాణిక్య వేలు నాయకర్ అధ్యక్షులు మహారాష్ట్ర ఆరోగ్యమంత్రి, శ్రీ హోమి జె. పెచ్. కార్యార్ ఖాన్, గుజరాత్ ఆరోగ్యమంత్రి శ్రీ మాణిక్ లాల్ షా యీ సంఘములో ఇతర సభ్యులు.

గత సెప్టెంబర్‌లో హైదరాబాదులో జరిగిన కేంద్ర ఆరోగ్యసమితి సమావేశము తీర్మానం మేరకు యీ సంఘం నియమించబడి ది ఈ సంఘము చేసిన సిఫార్సులు కేంద్ర ఆరోగ్యసమితి వచ్చే సమావేశములో పరిశీలించబడతాయి.

—

బండ రావిరాల గ్రామ యువకసంఘ కార్యవర్గం

బండరావిరాల, జన31

జనవరి 26న స్థానిక గ్రామ యువకులు సమావేశమై నూతనముగా "యువక సంఘము" నియమించుకొని యీక్రింది కార్యవర్గమును ఎన్నుకొన్నారు:

శ్రీయుతులు అధ్యక్షులు: యస్. దశరథరాములు, ఉపాధ్యక్షులు: బి. యాదగిరి, కార్యదర్శి: జి. విశ్వపతి, కోశాధికారి: ఎన్. యాదిరెడ్డి, సహాయ సభ్యులు: శ్రీయుతులు వై నర్సింహ, వై. కృష్ణయ్యార్తి, ఎన్. బలరాములు, కె నర్సింహారెడ్డి కె కృష్ణారెడ్డి, బి. రాములు, బి. రంగయ్య, డి. నర్సింహారెడ్డి, ఆర్. సత్యనారాయణ, యస్. విశ్వపతి.

రాష్ట్ర సాంఘిక సంక్షేమశాఖ సిబ్బంది సాంస్కృతిక సంఘం

వార్షికోత్సవం

హైద్రాబాదు, జన 31

రాష్ట్ర సాంఘిక సంక్షేమశాఖ సిబ్బంది సాంస్కృతిక సంఘ ప్రథమ వార్షికోత్సవం యీ నెల 27న సాంఘిక సంక్షేమశాఖ డైరెక్టర్ కార్యాలయంలో శ్రీ యం. వి. రాజారావు అధ్యక్షతన జరిగింది. సంఘ ఉపాధ్యక్షులు శ్రీఎల్. సుబ్బయ్య అతిథులకు స్వాగతం చెప్పారు. ఈ కార్యక్రమానికి హాజరైన ప్రముఖులలోవివిధశిక్షణాలకుచెందినసాంఘికసంక్షేమశాఖాధికారులుఖైరెక్టర్ కార్యాలయఉద్యోగులుకలరు. డా॥ దివాకర్ల వెంకటావధాని వార్షికోత్సవ సభను ప్రారంభించారు. శ్రీఎన్. యాగంటి ఐ.ఎ.ఎస్. ప్రసంగించారు. సంస్థ ప్రధాన కార్యదర్శి శ్రీ వి. చంద్రశేఖరరావు సాంస్కృతిక సంఘవార్షికనివేదికనుసభకు సమర్పించారు. అనంతరం శ్రీ యం. కృష్ణమూర్తిబృందంచే గానకచేరిచేయబడినది. శ్రీకె.వి. సుబ్బారావువందన సమర్పణతో సభముగిసింది. —

బాలానందం వనితా మండలి సంస్థల యేర్పాటు

త్యాగరాజ నగర్ లో

మద్రాసు, జనవరి 31

ఈనెల 28న ఇక్కడ బాలానందం, వనితామండలికి ప్రారంభోత్సవాలు జరిగాయి. శ్రీ న్యాయపతి రాఘవరావు, శ్రీమతి న్యాయపతి శామేశ్వరిగార్లు ఉపన్యసించారు. బాలానందం కార్యదర్శి శ్రీ రంగారావు, వనితామండలి కార్యదర్శిని శ్రీమతి పల్లినాయకి మాట్లాడారు. మరియు యింకా కృష్ణమూర్తి, కె. యస్. శర్మగార్లు ఉపన్యసించారు.

"సహవాస దోషం" చిన్నపిల్లల నాటకం, మరెన్నో వినోద కార్యక్రమాలు ప్రదర్శించబడ్డాయి.

"కళోపాసన" నాటకం వేయబడింది. శ్రీ విద్యాసాగర్, శ్రీరంగారావు చ

21 అమూల్యమైన ఉచిత బహుమానములు

ఎగ్జిబిషన్ లోని మా స్టాలు యందు ప్రతి రు. 5/- లు విలువగల సర్ సిల్క్ ఫాబ్రిక్స్ మీద ఒక ఉచిత బహుమాన కూపన్ యివ్వబడును.

తరుణము పోగొట్టుకొనవద్దు- మీ అదృష్టమును పరీక్షించుకోండి

మొదటి బహుమానము :- జావా 50 సి. సి. స్కూటర్

రెండవ బహుమానము :- కుట్టుమిషన్.

ఇంకా చాల యితర బహుమతులు.

రుంగ్ట అండ్ కంపెని

ఏజెంట్లు :- సర్ సిల్క్ లిమిటెడ్

(A. A.)

గొప్ప వేలము

ఫిబ్రవరి 4 వ తేది 1962, ఆదివారము ఉదయం 10 గంటలకు పబ్లిక్ గార్డన్ వద్ద "గార్డన్ లాడ్జి"కు ఎదురుగా అన్ని ఆధునిక సౌకర్యములుగల రెండు దుకాణపు గదులు. ఒక బిల్డింగ్ వైశాల్యము 600 చ. గ. లు (No. 5-9-107 to 109) ఆబిడ్ రోడ్, నాంపల్లి స్టేషన్, ఫతేమైదాన్, అసెంబ్లి హాల్ కు మిక్కిలి సమీపమున మిక్కిలి లాభదాయకమైనది. గజము 150 రూ॥ లకు దొరకడం కష్టము. ఈ సువర్ణావకాశమును జార విడువకుడు.

ఆంధ్రప్రదేశ్ ఆక్షనీర్స్,

ఈసామియా బజార్ హై-ఆం.ప్ర.

శ్రీశైలం- తిరుపతి బస్సు సర్వీసు

శ్రీశైల మహాక్షేత్రము నుండి తిరుపతికి బస్సు 25-12-1961 నుండి శ్రీశైల దేవస్థానమువారు, తిరుపతి దేవస్థానము సహకారముతో యాత్రికుల సౌకర్యార్థము ప్రతిరోజు బస్సు సౌకర్యము ప్రారంభము చేసియున్నారు. శ్రీశైలం నుండి తిరుపతికి చార్జి రు. 12-00.

ఈ బస్సు ప్రతిరోజు ఉదయం శ్రీశైలములో 5-00 గం॥ లకు బయలుదేరి డోర్ణాలలో తిరుపతి బస్సుకు అందించును. అక్కడనుండి మార్కాపురము, ఒంగోలు, కావలి, నెల్లూరు, గూడూరు, శ్రీకాళహస్తి మీదుగా సాయంకాలము 4-30 గం॥ లకు తిరుపతి చేరవచ్చును. అలాగునే ప్రతిరోజు తిరుపతిలో ఉదయం 5-00 గం॥ లకు బయలుదేరి శ్రీకాళహస్తి, గూడూరు, నెల్లూరు, కావలి, ఒంగోలు, మార్కాపురము మీదుగా సాయంకాలము 4-30 గం॥ శ్రీశైలము చేరును. డోర్ణాలలో బస్సు మార్పవలయును.

ఇట్లు

ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు.

శ్రీ భ్రమరాంబా, మల్లిఖార్జునస్వామి వార్ల దేవస్థానము

శ్రీశైలము — కర్నూల్ జిల్లా

నిత్య కల్యాణము — పచ్చతోరణము

శ్రీశైల దేవస్థానము కార్యనిర్వాహక ఉద్యోగి శ్రీ పి. సీతారామయ్యగారు భక్త జనులు తరించుట కొరకు శ్రీ భ్రమరాంబా, మల్లిఖార్జునస్వామి వార్లకు నిత్య కల్యాణము జరుపుట కొక పథకము నేర్పరచి భక్త మహాశయు లెల్లరకు యీ క్రింది విషయము తెలుపుచున్నారు.

ప్రస్తుతము జరుగుతున్న పద్ధతిలో రు 50/- చెల్లించిన భక్తుల గోత్ర నామములతో శ్రీ స్వామి వారి కల్యాణము జరుపుచున్నారు. ప్రతి దినము నిత్యకల్యాణము (నిత్య కల్యాణము - పచ్చతోరణము) యేర్పాటు గావించుటకుగాను, దినమున కొక భక్తునిపేర నిర్ణయించి అందుకుగాను రుసుము రు. 1116/- ఏర్పాటు చేయడమైనది. రు. 1116/- చెల్లించిన యెడల వారి గోత్ర నామములతో శాశ్వతముగా సంవత్సరమున కొక దినము ఉదయమునందు శ్రీ మల్లిఖార్జున స్వామి వారికి మహాన్యాస పూర్వకముగా అభిషేకమును, పాయంకాలము శ్రీ భ్రమరాంబా మల్లిఖార్జున స్వామివార్లకు కల్యాణమును జరుపబడును.

కావున భక్త జనులెల్లరకు నదరు రు. 1116/- రుసుమును దేవస్థానము ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ గారికి చెక్కు ద్వారాగాని, డ్రాఫ్టు ద్వారాగాని, స్వయముగా గాని అందజేసి త్వరితముగా కల్యాణ దాతలై తరింపవలయునని తెలియజేయుచున్నాము ఇంకా వివరములు కావలసియుండిన దేవస్థానము ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ గారికి వ్రాసి తెలిసికొన వచ్చును.

ఇట్లు

ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్.

18 వ సంయుక్త వారము

మద్రాసులో ఎమ్. సి సి: మరియు ఇండియాలమధ్య జరిగిన 5వ మరియు ఫైనల్ క్రికెట్ టెస్టుమ్యాచీల న్యూస్ రీల్ అజంతాలో చూపబడుచున్నది.

సుబోధ్ ముఖర్జీస్

జంగ్లీ (ఈస్టుమ్యాన్ కలర్)

తా॥ పమ్మీ పూర్, సైరా బాను,

దిల్ షాద్ అజంతా

హైదరాబాద్ సికింద్రాబాద్

ప్రతిరోజు 3 ఆటలు: 3-15, 6-30, 9-30.

మరియు ప్రకాష్- గుల్బర్గా

—ప్రకాశ్ పిక్చర్స్ విడుదల.

వెండి బంగారు ధరలు

సముద్రాల రాఘవయ్య గారి చంద్రయ్య సిద్దంబర్ బజారు ఫోన్ నెం. 4890.

హైదరాబాదు, జనవరి 31

బంగారం 10 గ్రాం	120-50
అశోక్ చీప్ ,,	121-00
నవరసు	98-00
వెండి (1కిలో గాంధర)	214 00
వెండి చిల్లర	2-18

10 వ సంయుక్త వారం

అన్న పూర్ణా వారి:

శుద్ధ రుమిత్రులు

దీపక్ మహల్

హైదరాబాద్

2-30, 6-00, 9-30 గం॥

రాజేశ్వర్

సికింద్రాబాద్

ఆటలు: 6-00, 9-30.

శ్రీనివాస్ - వరంగల్

—నవయుగ రిలీజ్.

రాష్ట్రంలో రిపబ్లిక్ దినోత్సవాలు

హైదరాబాద్ కేంద్ర చేనేత సహకార సంఘాధ్యక్షులు శ్రీ పవార్ విఠల్ రావు రిపబ్లిక్ దినోత్సవ సందర్భముగా రాష్ట్రీయ పతాకము ఎగురవేస్తూ భారతప్రభుత్వం మంచి సమయములో గోవాను విముక్తిచేసి విజయం సాధించింది. సామాన్య ఎన్నికలలో ఈ ప్రభుత్వము ఎడల ఆదరాభిమానాలు చూయించగలమని ప్రతిజ్ఞ చేయగోరారు.

ఇసామియా బజారులో

అమరజ్యోతి పుస్తకాలయం (ఇసామియాబజారు) ఆధ్వర్యాన రిపబ్లిక్ దినోత్సవము యీనెల 28న జరుపబడినది. శ్రీ ఎర్రం సత్యనారాయణ ఎం ఎల్. సి. జాతీయ పతాకము నెగురవేసిరి. శ్రీ సత్యనారాయణ ఎం-ఎల్-సి, శ్రీ ఎర్రం రంగనాయకులు కౌన్సిలరుగార్లు రిపబ్లిక్ దినోత్సవ ప్రాధాన్యమును గురించి ఉపన్యసించిరి.

మధ్యాహ్నము విక్టరీ ప్లే గ్రౌండ్ పెలివియన్ లో గ్రంథాలయము తరపున సభ జరుపబడినది. ఆసభలో శ్రీ వాసుదేవ్ నాయక్ ఎం- ఎల్- ఎ, శ్రీ ఎర్రం సత్యనారాయణ ఎం-ఎల్-సి, శ్రీ జయాచారి, శ్రీ ఎర్రం రంగనాయకులు కౌన్సిలర్స్ రిపబ్లిక్ దినోత్సవము గ్రంథాలయముల ప్రాధాన్యమును గురించి సంభాషించిరి. నేటి రాజకీయ పరిస్థితులనుకూడా సమీక్షించిరి, అల్పాహార విందుకూడా జరిగినది శ్రీ మేల్కోటే ఎం- పి- సభకు విచ్చేసిరి. శ్రీ టి. ప్రకాశ రావు నాయుడు, గ్రంథాలయ అధ్యక్షులు, శ్రీ పాండురంగం గ్రంథాలయ కార్యదర్శి సభికులకు, పెద్దలకు అభివందనములు తెలుపుతూ అమరజ్యోతి గ్రంథాలయ అభివృద్ధికి తోడ్పడవలసినదిగా కోరిరి.

ఉప్పల్ లో

కరీంనగర్ జిల్లా ఉప్పల్ మాధ్యమిక పాఠశాలలో ప్రజాస్వామ్య స్వతంత్ర దినోత్సవము చాలవైభవముగా జరుపబడెను. పాఠశాలపై త్రివర్ణ పతాకం శ్రీకె కిష్టయ్యగౌడ్ ఎగుర వేయబడెను. గ్రామ పురప్రముఖులు వందలకొలది ఊరేగింపులో పాల్గొనిరి. మధ్యాహ్నము అటల పోటీలు జరుపబడెను. యువజనక్లబ్ మరియు ఉపాధ్యాయ బృందముమధ్య కబడ్డీ ప్రదర్శనాత్మక ఆటలు జరిగెను. సాయంత్రము 7 గంటలకు రేడియో మరియు విద్యుచ్ఛక్తి ప్రకాశోత్సవము శ్రీ వేంకటేశము పంచాయతీబోర్డు ప్రెసిడెంట్ గారిచే జరుపబడెను. బహిరంగసభలో పాలుపంచుకొనుటకు అధిక సంఖ్యలో పాల్గొనిరి. విద్యార్థి కళాసమితినుండి జరుపబడిన నృత్యనాటక ప్రదర్శనములను చూచి ఆనందించిరి. అటల పోటీలలో గెలిచిన వారికి బహుమతులు పంచబడెను. శ్రీ వెంకటరాం నర్సయ్య న. ఉ॥ లు ప్రజలందరికి కృతజ్ఞతలు తెలిపిరి.

పాలమాకులలో

ప్రజాప్రభుత్వ దినోత్సవము యీ నెల 26 న పాలమాకుల గ్రామమున అతివైభవముగా జరుపబడెను. ఉదయము గ్రామప్రముఖులు మరియు విద్యార్థులచే బహ్మాండమైన ఊరేగింపు జరిగింది తరువాత శ్రీ శ్రీమంత్ రావు దేశ్ముఖ్ చే జూనియర్ బేసిక్ పాఠశాలావరణలో పతాకారోహణం గావింపబడెను. మధ్యాహ్నము సమావేశము యేర్పాటు గావింపబడెను. శ్రీ ఎం- బాలలింగం ప్రధానోపాధ్యాయులు శ్రీ అర్జున్ రావు సహాయ ఉపాధ్యాయులగార్లు రిపబ్లిక్ దినోత్సవముగూర్చి మాట్లాడిరి.

గాజినగరంలో

గాజినగరం (తాలూకా దేవరకొండ)లో రిపబ్లిక్ దినోత్సవము మహావైభవముగా జరుపబడెను. ఉదయము ప్రాథమిక పాఠశాల బాలబాలికలు ఉపాధ్యాయులు, సర్ పంచ్ హన్మనాయక్ మరియు ఇతర పౌరులు కలసి ప్రభాతఫేరి, ఊరేగింపు జరిపిరి. 8 గంటలకు పాఠశాల ఆవరణలో శ్రీ వి. శ్రీశైలం ప్రధానోపాధ్యాయులవారు జాతీయ పతాకమును ఎగురవేసిరి. బాలబాలికలకు మిఠాయి పంపిణీ జరిగెను తదుపరి ఆటలపోటీలు బహిరంగసభ జరుపబడెను. హెడ్ మాస్టరు వందన సమర్పణతో కార్యక్రమము ముగిసెను.

జోగిపేటలో

జోగిపేట పట్టణములో గణతంత్ర దినోత్సవము మెదక్ జిల్లా జోగిపేట పట్టణములో యీనెల 26న గణతంత్ర పర్వదినం అతివైభవంగా జరిపిరి. ప్రాతఃకాలమున బాలురు బాలికలు ప్రభాతఫేరీలు జరిపిరి. కాంగ్రెసు కార్యాలయ ప్రభుత్వ కార్యాలయములపై పారిశ్రామికుల సంఘములపై, స్కూలు భవనములపై భారత పతాకాలను ఎగురవేస్తూ స్కూలు బాలబాలికలు రంగురంగుల దుస్తులు ధరించుక జాతీయ గీతము పాడుతు మహావైభవంగా జరుపుకొనిరి.

దుబ్బాకలో

ఆదర్శక్లబ్బు ఉత్సవాలు

ఆదర్శక్లబ్బు దుబ్బాక పక్షమున రిపబ్లిక్ ఉత్సవాలు జరిగినాయి. ఉదయం శ్రీ సి. హెచ్. విఠల్ చే ఆదర్శక్లబ్ లో పతాకారోహణము శ్రీ లి. బాలరాజుగారిచే క్లబ్బు బాపూజీ రాత్రిపాఠశాలలో పతాకారోహణము శ్రీ టి. బాలరాజం (యువజన సంఘ అధ్యక్షులు) గారిచే రవీంద్ర రాత్రి పాఠశాలలో పతాకారోహణముజరుపనైనది. మధ్యాహ్నం నుండి రాత్రిపాఠశాల వద్ద యువజన విద్యార్థుల అటల పోటీలు జరిపించనైనది. సాయంత్రము ఆదర్శక్లబ్బు రెండవరాత్రి పాఠశాలను శ్రీ బి. బాలకృష్ణ (కార్యదర్శి)గారు ప్రారంభోత్సవముచేస్తూ అందరు రాత్రి పాఠశాలలో చదువుకోవాలని ఉద్బోధించారు. పిమ్మట శ్రీ సి. హెచ్ విఠల్ (అధ్యక్షులు) అప్పుడే అందిన అతి విషాదకరమయిన శ్రీ ఆర్. నరసింహారెడ్డి (అధ్యక్షులు జిల్లాపరిషత్ మెదక్) గారి దుర్మరణాన్ని వివరిస్తూ సంతాపం వెలిబుచ్చారు. సాయంత్రం ఆదర్శక్లబ్బు పక్షాన బహిరంగసభ జరిగినది. సభకు శ్రీ పి- నారాయణ (ఉపాధ్యక్షులు) అధ్యక్షత వహించారు. అందులో శ్రీ ఆర్. రాజమౌళి, శ్రీ కె. నారాయణ, శ్రీ సి. హెచ్ విఠల్ శ్రీటి. బాలరాజుగారలు ప్రసంగించారు. తర్వాత శ్రీ బి. బాలకృష్ణ బహుమతి ప్రదానం చేశారు. తర్వాత శ్రీ యస్. భాస్కర్ (కార్యదర్శి)గారి కృతజ్ఞతలతో సభముగిసినది.

శంకరంపేటలో

ఈనెల 26 వ తేదీ ఉదయము శ్రీ వెంకట రాజేశ్వర జ్యోషి విద్యాభివృద్ధి సంఘాధ్యక్షులు (మాజీ యం. ఎల్-ఎ) జ్యోతి గ్రంథాలయ కార్యాలయముముందు త్రివర్ణ పతాకమును ఎగురవేసిరి. బాలబాలికలకు మిఠాయి పంచిపెట్టబడెను. తదనంతరము శ్రీ వెంకటరాజేశ్వర జ్యోషి ఉపన్యసిస్తూ ప్రతి ఇంట గ్రంథాలయ ముండుట ఎంతేని అవసరము. కాని మనపేదదేశములో తినుటకై ఇబ్బందిపడుచున్న పేదకుటుంబాలు ఈఅవకాశాన్ని జారవిడుచుకోవలసిన అవసర మేర్పడుచున్నదన్నారు. అందుకుగాను శంకరంపేట గ్రామమునవిద్యావంతులైనబాలురుఒక్కటిగాచేరి ఒక గ్రంథాలయమును స్థాపించుట ముదావహమని ఆయన చెప్పారు. ఈసంస్థ పురోభివృద్ధికి గ్రామస్థులు పెద్దలు ఆర్థికముగ, సాంఘికముగ సహాయము చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు తదనంతరం శ్రీ డి. రాధాకృష్ణ ప్రసంగించారు. శ్రీ గాండ్ల మాణిక్యం (గ్రంథాలయ అధ్యక్షులు) గారి వందన సమర్పణతో ఉపన్యాస కార్యక్రమము ముగిసెను.

ఆ దే రోజు సాయంత్రము 6-30 గంటలకుజరిగిన కార్యవర్గ అత్యవసర సమావేశంలో శ్రీ ఆర్. నరసింహారెడ్డి (మెదక్ జిల్లా పరిషత్ చైర్మెన్) మృతికి సంతాపం తెలుపుతూ సానుభూతితీర్మానముచేయబడింది.

మంథెనలో

రిపబ్లిక్ దినోత్సవ సందర్భాన స్థానిక పాఠశాలల విద్యార్థులు, విద్యార్థినులు ప్రభాతఫేరీ తీశారు. ప్రభుత్వ ప్రభుత్వేతర కార్యాలయాలన్నిటిలో పతాకవందనం చేయబడింది పిల్లలకు మిఠాయి పంచబడింది. హైస్కూల్ జె. వి. ఎస్. బాలికా పాఠశాలలలో ఆటలపోటీలు, సాంస్కృతిక ప్రదర్శనలు నిర్వహింపబడినాయి. ఆటవీశాఖ శాఖాధి ఉత్సవాన్ని పురస్కరించుకొని బిట్టుపల్లి గ్రామసమీపానఒక "పార్కు" తెరుపబడింది.

26 వ జనవరితో సమాప్తమయిన బేసిక్ విద్యావారోత్సవపు వివిధపోటీలలో గెలుపొందినవారికి జె. వి, ఎస్. పాఠశాల అధ్యర్యాన శ్రీ మోతీరాం రాధాకృష్ణయ్య అధ్యక్షతన జరిగిన సమావేశంలో బహుమతులు పంచబడ్డాయి.

రాత్రి ప్రభుత్వ, ప్రభుత్వేతర భవనాలు దీపాలతో అలంకరించబడ్డాయి.

జడ్చర్లలో

జడ్చర్లలోని జిల్లాపరిషత్తుమాధ్యమిక పాఠశాల ప్రజాస్వామ్య దినోత్సవము జరుపబడెను. ఉదయము స్థానిక కావేరమ్మపేటలో ఊరేగింపు జరుపబడెను. పోలీసుస్టేషన్ కు అధ్యాపకులు బాల బాలికలు వెళ్ళి జండా వందన కార్యక్రమములో పాల్గొనిరి. అచ్చట శ్రీ బాలాజీరావు (సబ్ ఇన్స్పెక్టర్) జండా వందనము సలిపిరి. తదుపరి శిశుపోషణకేంద్రంలో జండా వందన కార్యక్రమము ముగించుకొని పాఠశాలకు విచ్చేసిరి.

పాఠశాలలో శ్రీ రామేశ్వర్ రావు (సర్ పంచ్) గారు పతాకావిష్కరణము గావించారు. అనంతరం సభ జరుపబడెను శ్రీ రామేశ్వర్ రావు విద్యాకమిటీ అధ్యక్షులు సభకు అధ్యక్షత వహించారు. శ్రీయుతులు పురుషోత్తం, బాలాజీరావు, అబ్దుల్ అజీజ్ షా, జి. నర్సింహా శర్మ, ఎమ్. ఎల్. శాలేమ్, జి. బుచ్చయ్యగారలు ఉపన్యసించిరి, తర్వాత అధ్యక్షులు మాట్లాడారు. బాలురకు మిఠాయి పంచబడెను. మధ్యాహ్నము ఆటల పోటీలు జరిగెను. శ్రీ పి పురుషోత్తం ఆటల పోటీలలో గెలుపొందిన బాల బాలికలకు బహుమతి ప్రదానం గావించిరి.

ఆలిరాజపేటలో

రిపబ్లిక్ దినోత్సవ సందర్భములో జనవరి 26వ తేదిఉదయం ప్రభాతఫేరి, జండా వందనం పిల్లలకు మిఠాయి పంపకం క్రీడా పోటీలు జరిగాయి. సాయంత్రం జరిగినసభలో పెద్దల ఉపన్యాసాలు, సాంస్కృతిక ప్రదర్శన కార్యక్రమాలు నిర్వహించబడినవి.

నెల్లూరులో

స్థానికప్రకాశ్ భవనంముందు 12వ భారత రాజ్యాంగ అవతరణ సందర్భమున కుష్ఠురోగులకు, వికలాంగులకు మందులు, అల్పాహారము, ఆహార పదార్థములు విరివిగా శ్రీఅప్పల ఆంజనేయులు గుప్తగారు సమర్పించిరి. ఈ కార్యక్రమములో షేక్ వుద్దీన్ సాహెబ్ షరాబ్ రత్నంగార్లు పాల్గొన్నారు. భారతరాజ్యాంగ అవతరణను గురించి శ్రీగుప్తాగారు తెలుపుతూ నెహ్రూగారి నాయకత్వం క్రింద ప్రసిడెంటు రాజేంద్రప్రసాద్ నాయకత్వం క్రింద రాజ్యాంగం ప్రజాళికి అన్ని విధాలా న్యాయం కలిగించాలని దేశం సవ్యాయమలం కావాలని శ్రీ గుప్తాగారు తెలిపారు. కార్యక్రమము అంతమున జనగణమన గీతము ఆలాపింపబడినది

అంకాపూర్ లో

ప్రాతఃకాలము 8 గంటలకు పాఠశాల బాలబాలికలు శ్రీ ప్రధానోపాధ్యాయులు సహాయ ఉపాధ్యాయులు శ్రీ మన్ మోహన్ రెడ్డిసర్ పంచుగారు ఉప సర్ పంచ్ శ్రీ లచ్చాగౌడ్ గారు పంచాయతి సభ్యులు గ్రామ ఉద్యోగులు గ్రామ పెద్ద మనుష్యులతో సహా ప్రభాత్ ఫేరి జరిపి పాఠశాలలో 8 గంటలకు జండా వందనము డిప్టి సర్ పంచ్ శ్రీ లచ్చాగౌడ్ చే చేయించబడినది. వెంటనే విద్యార్థి బృందము బడి ఉన్నతికై బహువిధములు ఉపన్యాసములు జరిపిరి. అట్టి అభిప్రాయము నందే శ్రీప్రధానోపాధ్యాయులవారు బడి ఉన్నతితోపాటు 26 జనవరి జరిపే వివరముల ప్రాముఖ్యమును తెలిపిరి. ఉపన్యాసములు ముగిసివెంటనే అల్పాహార విందు గ్రామస్థులందరికి జరుపబడెను

సాయంత్రము జరిగిన ఆటపోటీల్లో బడిపిల్లలు, గ్రామ యువకులు పాల్గొన్నారు. రాత్రి పాఠశాల విద్యావిధానము గురించి సాంస్కృతిక ప్రదర్శనలు బహుమతి ప్రదానం మొదలయినవి నిర్వహించబడినవి.

గజ్వేల్ లో

గజ్వేల్ లో జాతీయ మలేరియా సర్వేలైన్సు ఇన్సుపెక్టర్ జి.సుదర్శన్ రాజుగారి ఆధిపత్యమున రిపబ్లిక్ దినోత్సవం బహు ఘనముగా జరుపబడినది

ఉత్సవములో శ్రీయుతులు ఎమ్ బాల్ కిషన్ రావు తాసిల్ దారు, వరాంమానుజాచారి బి. డి. ఓ. గార్లు వ సమితి ప్రెసిడెంటు భీంరెడ్డిగార్లు వ గ్రామ ప్రముఖులు వ పోలీసు సర్కిల్ సబ్ యిన్సుపెక్టర్ లు వ ఆబాలగోపాలముతో క్రిక్కిరిసి యుండిరి.

శ్రీ గౌరవనీయులగు డాక్టర్ ఎన్. బాబురావు (మెడికల్ ఆఫీసర్) గారిచే పతాకము ఎగురవేయబడినది. శ్రీ జి. సుదర్శన్ రాజు మలేరియా ఇన్సుపెక్టర్ గారు కృతజ్ఞతాభి వందనములతో కార్యక్రమం ముగిసింది.

తాండూరులో

అఖిలభారత 12 వ గణతంత్రరాజ్య దినోత్సవసందర్భమునఈనెల26నప్రధానోపాధ్యాయులుపి.సీ తారామూర్తి జండావందనము చేసినారు. అట్టి శుభదినమందు ఉదయమున ప్రభాత్ ఫేరి తదుపరి పిల్లలకు మిఠాయి పంపకము గావించిరి. పురప్రముఖులు పిన్నలు, పెద్దలు, 800 లకు పైగా ఈ ఊరేగింపులో పాల్గొన్నారు.

సాయంత్రము ఆటలు, పోటీలు జర్గినవి అట్టి ఆటల పోటీలలో పురప్రముఖులుగూడా ఉపాధ్యాయులతోసమానముగా పాల్గొన్నారు. ఉపాధ్యాయ వర్గము గెలుపొందినది.

నాటికా ప్రదర్శనములు జరిగినవి ప్రజలు అతిశ్రద్ధతో పూర్తియగువరకు ఏకచిత్తముతో కూర్చున్నారు. తదుపరి బహుమతులు పంచిపెట్టబడినవి. ఉపన్యాసములు జర్గినవి.

పీపల్ పహాడ్ లో

ఈ రిపబ్లిక్ దినోత్సవము యొక్క విజయవంతంగాఉత్సాహంగాజరిగింది. ఉదయము ప్రభాతఫేరిజర్పి పాఠశాల ఆవరణలో గ్రామపంచాయతి అధ్యక్షులవారిచే త్రివర్ణ పతాకము ఎగురవేయబడినది. పాఠశాల విద్యార్థులకు మిఠాయిపంచబడినది. సాయంకాలము పాఠశాల విద్యార్థులకు ఆటల పోటీలు జర్పి గ్రామపంచాయతీ అధ్యక్షుల వారిచే బహుమతులుపంచి నిఉ॥ శ్రీ కె. లింగయ్య 26 జనవరి రిపబ్లిక్ డే గురించివివులుగూర్చిచెప్పినారు. ప్రఉ॥ శ్రీ రామ్ చంద్రారెడ్డి వందన సమర్పణతో కార్యక్రమము ముగింపుచేయనైనది.

వాణిజ్య వ్యాపారాలు

మెసర్స్ కల్వసూర్యనారాయణ

ఉస్మాన్ గంజ్ కమిషన్ ఏజంటు

ఫోన్ నెం. 4412

హైదరాబాదు, జనవరి 31

(క్వింటల్ ధరలు)

క్వింటల్ అంటే 100 కిలో గ్రాములు	
పాలకుర్కులు బియ్యం	52-50 54 50
గుజ్జులు	57. 0 58-00
నెం. 19 నెంబర్లు	58- 0 57-00
దొడ్డు బియ్యం	51-00 53-00
గర్కులు	52-00 54.00
వానకాలాలు	54.00 58-00
బంగారు తీగెలు	72-00 74 00
గొట్టెబియ్యం	44.00 47-00
24 నెంబర్లు	71-00 72-00
ఎస్.కె కె. బియ్యం	70-00 71- 0
కొత్తసాంబర్లు	62-00 68-00
పాతసాంబర్లు	72-00 84-00
కుసుమ బియ్యం	62-00 68- 0
పచ్చజొన్నలు	85-00 86-50
చట్టి జొన్నలు	86-00 40-00
తెల్లజొన్నలు	43 00 46-00
పసుపు	122-00 133-00
కందులు పెద్దవి	41-00 43-50
కందులు చిన్నవి	86-00 88-00
మినుములు	65-00 68-00
సెనగలు	48-00 51-00
పెసలు	42 00 45-00
ఉలవలు	27-50 31-00
వెల్లం	25-00 30-00
మిరపకాయలు	70-0 133-00
చింతపండు	70-00 125-00
పుల్లిగడ్డ	12-00 18 00
యెల్లిగడ్డ	93-00 105-00
తెల్లనువ్వులు	104-00 125-00
ఆముదాలు	64-00 66-00
ధనియాలు	57-00 62-00
కుసుమలు	47-00 50-00
యిలాతిపల్కు పెద్దది	98-00 105-00
యిలాతిపల్కు సం॥ 18	75-00 81-00
బన్సి గోధుమలు	62-00 68-00
శర్బతి గోధుమలు	55-00 61-00
పత్తిగింజలు	84 00 86 50
కందిపప్పు పెద్దది	60-00 61-00
కందిపప్పు చిన్నది.	52-00 54 00
సెనగపప్పు	58 50 61-00
మినుపపప్పు	83-00 90-00
పెసరపప్పు	62-00 68-00
నల్కుమానె 10 కిలో	18-75 18-87
కల్నిపిండి	23-75 24-00
అనుములు	84-00 88-50

ఈ ప్రకారము యీ రోజు అయిన ధరలు వ్రాయించినాము గిట్టినవరుకులు పంపవచ్చును, తెప్పించుకోవచ్చు

శ్రీ మహాగాయత్రి పురశ్చరణ రుద్రయాగము

మంథెన, జన 31

శ్రీప్లవనామసం॥ పుష్యశు॥ విదియ (దివి 8-1-1962) నుండి స్థానిక శ్రీ శిలేశ్వర సిద్ధేశ్వరఆలయములో లోక కల్యాణార్థమై శ్రీమహాగాయత్రీ పురశ్చరణ, రుద్రయాగము నిర్వహింపబడుచున్నది. ఈక్రతువు 2 వ ఫిబ్రవరి నాడు సమాప్తము కాగలదు. ఈసందర్భమున అనుదినము గాయత్రీ పురశ్చరణ, సంతర్పణాభిషేకము, భజనలు, గాయత్రీ, రుద్రహోమములు జరుగుచున్నవి. తుదిరోజు పూర్ణాహుతి, బలిహరణము, అవభృధ స్నానముతో యాగము సమాప్తి యగును. స్థానికముగనేగాక సమీప గ్రామములనుండి గూడ వందలకొలది ప్రజలు యాగకార్యక్రమమును సందర్శింపవచ్చుచున్నారు.

లింగంపేటలో

జనవరి 26న రిపబ్లిక్ దినోత్సవము టి. బాలగౌడ్ యం సి సి అధ్యక్షుడు ఆధ్వర్యమున ఉదయం ప్రభాత్ ఫేరి జరిపి తర్వాత జండావందనం గావించబడినది. మరియు 9 గంటలకుమండల కాంగ్రెస్ కార్యాలయములో శ్రీ కె. అనంతరావు వకీల్ గారి అధ్యక్షతలో సమావేశమేర్పరచబడినది. ఇట్టిసమావేశములో టి. బాలగౌడ్ రిపబ్లిక్ దినముగురించి, ప్రణాళికలు మరియు కాంగ్రెస్ సంస్థయొక్క కొన్ని ముఖ్యవిషయాలు తెలిపిరి. తరువాత నీ అంజయ్య ఉపసర్ పంచ్ రాబోయే ఎన్నికలలో కాంగ్రెస్ అభ్యర్థులను ఎన్నుకోవాలని, కాంగ్రెసు సంస్థలో ఉండి దొంగచాటుగా ఇతర పార్టీలకు సహాయము చేయుచున్న దుండగులను ఈ సంస్థనుండి దూరము చేయుచు వారిపై కఠినమైనచర్యతీసుకోవలయునని నుడివిరి. శ్రీ కె. అనంతరావు తన ఉపన్యాసములో, మనకుసరియైన స్వాతంత్ర్యముండాలంటే కాంగ్రెసు పార్టీని ఎక్కువ బలంతో గెలిపించి దేశశ్రేయస్సును నిలబెట్టాలని అనిరి. పార్టీ కార్యకర్తలు మున్నగు గ్రామపెద్దలు. ప్రజలు రిపబ్లిక్ దినోత్సవంలో పాల్గొనిరి. తమ నియోజకవర్గమైన యెల్లారెడ్డినుండి శ్రీమతి టి. ఎన్. సదాలక్ష్మి డిప్యూటీ స్పీకర్ గారిని గెలిపించాలని మరియు వారియొక్క గుణగణాలను దేశసేవను కొనియాడిరి.

మీరు ఈ నెల ప్రీమియం చెల్లించాలి కదా?

అయితే సకాలములో ప్రీమియం నోటీసులో సూచించిన కార్యాలయములో మాత్రమే చెల్లించండి.

డబ్బుతో కూడ ప్రీమియం నోటీసు జతపరచండి. ఆనోటీసు మీ వద్ద లేకపోతే క్రింది వివరాలు తెలుపుతూ సరైన కార్యాలయములో ప్రీమియం చెల్లించండి :

- మీ పట్టా నెంబరు
- గడువు తేదీ
- చెల్లించు విధము (మాసవారీ, త్రైమాసికము, అర్ధ సం. రం., వార్షిక)
- యూనిటు పేరు (ఇంకను పాత యూనిటు మీ పట్టా వ్యవహారాలు చూస్తున్నట్లయితే)

ప్రీమియం వసూలు చేయుటకు కార్పొరేషను వారి ఆమోదించబడిన బ్యాంకు ద్వారా చెల్లించదలచిన పై సూచించిన వివరాలన్నీ బ్యాంకునకు తెలియపరచుము. అందువల్ల ఆ బ్యాంకు సరైన కార్యాలయమునకు సమాచారమును పంపుట సులభమగును.

ప్రీమియం నోటీసు మీకు అందక పోతే దానికొరకు మీరు ఆగవద్దు.

సకాలములో ప్రీమియం చెల్లించండి

జీవిత భీమా —

మీరు భీమా చేసిన నాడే మీకు రక్షణ

ASP/LIC/AS-14D TEL

బహిరంగ ప్రకటన

హైదరాబాద్ నగరములో గోషామహాల్ వాలీబ్‌నందుగల లక్ష్మీ నారాయణ్ బాగ్‌లో తూర్పున పార్వతీబాయ్ మరియు బద్రీనారాయణ్, పడమర ఖాళీస్థలం, గుడిసెలు, ఉత్తరం, దాసా బాలయ్య మరియు మాదారం బాలప్ప తదితరులు మరియు దక్షిణం ప్రయివేటు నందు యీ పైహద్దులలో బండర్ పల్లి శాయన్న కుమారుడు యల్లయ్యగారికిగల సుమారు 850 చ గజముల వైశాల్యము గలిగియున్న ఖాళీ స్థాటును కొనుటకు నిశ్చయించుకొని యున్నాను మరియు బండర్ పల్లి యల్లయ్య నా వద్ద అడ్వాన్సు తీసుకొని నాకు అగ్రిమెంటు వ్రాసియిచ్చి యున్నాడని కూడా ఇందు మూలమున సమస్త జనులకు తెలుపవైనది. కావున పైన పేర్కొనబడిన స్థలమునకు ఎవరికయిన ఏ విధమైన హక్కు ఆక్షేపణ తాకట్టు దానవిక్రయాది. అభ్యంతరములు కలిగియుండే యెడల అట్టివారు యీ నోటీసు ప్రచురించిన తేదినుండి వారము రోజులలోపు తమ హక్కుకు సంబంధించిన డాక్యుమెంట్లతో సహావచ్చి ప్రకటన దారుతో సంప్రదించి పరిష్కరించుకోగలరు. గడువు దాటిన తరువాత శ్రీ బి యల్లయ్యగారికి పూర్తి పైకం చెల్లించి వారివద్దనుండి అమ్మకపు రిజిష్టరీ చేయించుకోగలము. గడువు తరువాత వచ్చే అభ్యంతరములు చెల్లనేరవు.

చిన్‌దం అంజయ్య తండ్రి: మల్లయ్య

C/o చిన్‌దం పెంటయ్య నర్సింలు అండ్ కంపెని.

ఉస్మాన్ గంజ్: హైదరాబాద్ (ఆం.ప్ర)

భారత ప్రధానికి రష్యా-చైనా ప్రధానుల రిపబ్లిక్ దినోత్సవ సందేశాలు

న్యూఢిల్లీ, జనవరి 31

ప్రధానమంత్రి శ్రీ జవహర్ లాల్ నెహ్రూకు రష్యా

నగర వార్త

శ్రీ నీనీ నారాయణగూడ వస్త్ర విక్రయశాల సందర్శన

అంతర్జాతీయ కో ఆపరేటివ్ అల్యిన్సు ప్రాంతీయ అధికారి శ్రీ నీనీ హైదరాబాదు కేంద్ర చేనేతసహకార

దిహాన్ టెంపిడి వద్ద
4-2-1962 ఆదివారం
ఉ॥ 10-0 గం॥
వేలం అమ్మకం
రంగూన్ టేక్ వుడ్ దూలములు, వాసములు, తలుపులు, కిటికీలు, ఇనుపకమ్మలు, గర్డర్లు, కరుగేటెడ్ జింక్‌షీట్లు, ఐరన్ టెలాసెస్, పైర్ స్టాండ్స్ బండిల్స్ ఇనుపతలుపులు మరియు అనేక రకముల నిర్మాణపు సామాగ్రి ఫర్నిచర్, క్యాకిరీ, డ్యూరీలు. సైకిళ్ళు, జీప్‌స్ట్రైలర్ మరియు గృహాలంకరణ వస్తువులు గలవు.
ఫిబ్రవరి 8, శనివారం తనిఖీ
జె. మూసా అండ్ సన్స్,
ఆక్షనీర్స్

రేపే 2-30 కు మ్యాట్నీతో బ్రహ్మాండమైన విడుదల
వీరోచితమైన సంభాషణములతో గుండె ఝల్లుమనిపించు కత్తియుద్ధములతో నిండిన గొప్ప చారిత్రాత్మక పోరాటచిత్రం
గణేశ్ ప్రసాద్ మూవీస్ వారి
ఖడ్గ వీరుడు

దర్శకుడు: T. R. రఘునాథ్.
తా: శివాజీగణేశన్, జమున, శ్రీరామ్, కన్నాంబ, సంధ్య, సరోజ, నాగయ్య, వీరప్ప మొ॥
రహత్ మహల్ ముషీరాబాద్ — రీగల్ సినీమా ఖైరతాబాద్
—శ్రీ ఫిల్మ్స్ విడుదల.

రేపే సా॥ 3-30 గంటలకు గొప్ప విడుదల
ఉత్తమ వినోదము నిచ్చు మహత్తర గాథ
ముకుల్ పిక్చర్స్ వారి
అప్లమ్ చప్లమ్

తా: రవీంద్రకపూర్, ఇ. యస్. జోహార్, కుంకుం, తివారి, మజ్నూ.
దర్శకత్వం: రూప్‌కిషోరి
సంగీతం: చిత్రగుప్త
లిబర్టి హైదరాబాద్ — కమల్ ఛాదర్‌ఘాట్ — ప్రకాశ్ మంగల్‌హాట్.
శుక్ర, శని, ఆది 3 ఆటలు: 3-30, 6-30, 9-30 గం.
ప్రేక్షకులకు గమనిక:- ఇదివరలో చేసికొనిన ఒప్పందం ప్రకారము ఈ చిత్రము లిబర్టి, ప్రకాశ్ థియేటర్లలో ఒక వారము మాత్రమే నడుచును.
—ఫిల్మ్స్ అండ్ ఫిల్మ్స్ రిలీజ్.

పెంచికలపేట నీరుకుళ్ళ గ్రామ యువజన సంఘం

వరంగల్, జనవరి 31

పెంచికలపేట నీరుకుళ్ళ గ్రామ యువకులు యీనెల 8న సమావేశమై యువజన సంఘాన్ని యేర్పాటుచేసి యీక్రింది వారిని సంఘకార్యవర్గానికి యెన్నుకొన్నారు:

అధ్యక్ష ఉపాధ్యక్షులు - శ్రీ వి. రామస్వామి, శ్రీ వి. నమ్మయ్య ప్రధాన సంయుక్త కార్యదర్శులు శ్రీయుతులు కె. యాదగిరి, పి.లక్ష్మీ నర్సయ్య, కోశాధికారి శ్రీ కె భద్రయ్య, మరో 8 గురు కార్యవర్గసభ్యులుగా యెన్నికైనారు.

సంఘ పక్షమున నడుపబడే నారాయణగూడ వస్త్రవిక్రయశాలను జనవరి 27 వ తేదీ నగలు 12 స్వరకు దర్శించారు. వీరిని హైదరాబాదు కేంద్ర సంఘాధ్యక్షులు శ్రీ పవార్ విఠల్ రావు గారు పుష్పమాలాలంకృతులు జేశారు. కేంద్రసంఘ కార్యదర్శి (శ్రీ వి వెంకటనర్సయ్య, క్రెడిట్ మేనేజర్ శ్రీ పి. కనకయ్య గారలు వారికి స్వాగతమొసగారు. వారు పోచంపల్లి గద్వాల, సిద్దిపేట ఉత్పత్తులను చూచి చాలా సంతసించారు. ఈలాంటి ఉత్పత్తులు అవసరమని అభిప్రాయం వెలిబుచ్చారు.

మద్రాసులో నాణ్యమయిన కారుటైర్ల ఉత్పత్తి

అమెరికన్ సంస్థ సహకారంతో రబ్బరు ఫ్యాక్టరి విస్తరణ

మద్రాసు, జన 31

మద్రాసు రబ్బరు ఫ్యాక్టరీ ఇప్పుడు రబ్బరు బెలూన్లు మొదలుకొని కారుటైర్ లదాకా తయారుచేయగల స్థితికి చేరుకున్నది. ఈ ఫ్యాక్టరీ ఏర్పాటయింది 16 ఏండ్లకింద మాత్రమే. ఇటీవలనే ఈ మద్రాసు రబ్బరుఫ్యాక్టరీ ప్రముఖ అమెరికన్ టైరు కంపెనీ సాన్సుఫీల్డు టైర్ అండ్ రబ్బరుకంపెనీ (ఓహైయో) తో కలిసి ఫ్యాక్టరీని అభివృద్ధిచేయడానికి పూనుకున్నది.

మద్రాసు రబ్బరు ఫ్యాక్టరీ నగరానికి 10 మైళ్ళ ఉత్తరాన త్వరితగతిని పరిశ్రమలు పెరుగుతున్న ప్రదేశంలో ఉన్నది. ఈ ఫ్యాక్టరీ ప్రస్తుతం తన ఆవరణలను యంత్రసామగ్రినీ, సౌకర్యాలనూ విస్తరించుకొనేపనిలో నిమగ్నమై ఉన్నది. రోజుకు వెయ్యిటైర్లు, వెయ్యి ట్యూబులు తయారుచేయగల్గడానికి వీలుగా ఈ ఏర్పాట్లు జరుగుతున్నవి. ఇంకా ఈ ఫ్యాక్టరీ చ్రేడ్ రబ్బరు కూడా తయారు చేస్తుంది.

ఈ ఫ్యాక్టరీ వచ్చే జులై నెలలో టైర్ల తయారీ ప్రారంభించే నాటికి ఈదేశంలో ఇట్టిపెద్ద ఫ్యాక్టరీలలో ఒకటిగా ఉంటుంది. టైర్లు, చ్రేడ్‌రబ్బరు తయారుచేసే ఆధునిక యంత్రాలయేర్పాటునకు వీలుగా 140,000 చదరపు అడుగుల విస్తీర్ణంగల శాలను ఏర్పాటు చేస్తున్నారు. ఇది పూర్తి కావస్తున్నది. ఈయంత్రాలను మాన్సుఫీల్డు టైర్ అండ్ రబ్బర్‌కంపెనీ అమెరికానుంచి తీసుకవచ్చింది.

మాన్సుఫీల్డు కంపెనీ సాంకేతిక బృందనాయకుడు శ్రీ బేయల్, మరి ఇద్దరు సహాయకులు శ్రీ ఆర్. ఇ. సైఫ్ శ్రీ హెచ్. ఎఫ్. లీపర్టు గత అక్టోబరు నెలలోవచ్చి అప్పటినుంచి మద్రాసు ఫ్యాక్టరీలో పనిచేస్తున్నారు. వీరు మద్రాసులో ఒకపైలట్ టైర్ కర్మాగారం నిర్మించారు, ఇది యిప్పుడు రోజుకు 20, 50 టైర్‌లు తయారు చేస్తున్నది ఈటైర్‌లను బాగా ఉపయోగించి పరీక్షిస్తున్నారు.

ఈ పనిచేస్తూనే ఈ అమెరికన్‌లు వీలు దొరికినప్పుడల్లా తిరిగి ఇండియాలో రోడ్ల పరిస్థితిని పరిశీలించారు. దేశంలోఉన్న టైరుపరిశ్రమ వగైరాలను చూచారు. మేలురకం టైర్‌ల నిర్మాణానికి దేశ పరిస్థితులను అర్థం చేసుకొనుటం అవసరం.

ఈ పైలట్ యంత్రం మంచి శిక్షణ కేంద్రంగా కూడా పనికి వస్తున్నది. అమెరికన్‌లు శిక్షకులుగా పనిచేస్తున్నారు.

మద్రాసు ఫ్యాక్టరీ 1948 లో కొద్దిమొత్తున చిన్నచిన్న రబ్బరు వస్తువులు తయారు చేయటానికని నెలకొల్పబడింది. కేరళ జర్నలిస్టూ, వ్యాపారదక్షుడూ అయిన స్వర్గీయ కె. సి. నూమెన్ మాపిళ్ళ దీనిని స్థాపించారు. ఇప్పుడిదొక పెద్దచ్రెడ్ రబ్బరు ఉత్పత్తి సంస్థగా పేరు పొందింది. ఇక్కడ తయారైన "ఒంటెజీన్లు" 14 దేశాలకు ఎగుమతి అవుతున్నవి.

ఇప్పుడు ఈ అమెరికన్ కంపెనీతో కలిసిచేస్తున్న విస్తరణలో ఈ చ్రెడ్ రబ్బరుఉత్పత్తిని ఏడాదికి కోటిపౌనుల దాకా హెచ్చించటంకూడాఒకఅంశం. దీనికి గిరాకీ పెరుగుతున్నది.

మాన్సుఫీల్డుకంపెనీ యంత్రాలూ, సాంకేతిక అనుభవముతోపాటు మూలధనంలో నాల్గోవంతు పెట్టుబడి పెడుతున్నది- ఈ ఉమ్మడి కృషికి అమెరికా ప్రభుత్వం పిఎల్ 480 నిధులనుంచి అయిదుతుల రూపాయలు అప్పుగా ఇస్తున్నది-

నల్లగొండ జిల్లాలో కాంగ్రెసుకు విజయం తథ్యం

రాష్ట్ర లఘుపరిశ్రమలమంత్రి అభిప్రాయం

హైదరాబాద్, జనవరి 31

ఇంతవరకు కమ్యూనిస్టులకు కేంద్రంగావున్న నల్లగొండజిల్లా ఈనాడు కాంగ్రెసుకు అనుకూలముగా రూపొందిందనిరేపు జరుగనున్న జనరల్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులను యీజిల్లాలోనిటర్లుబలవర్చాలన్న అభిప్రాయానికివచ్చారని రాష్ట్ర లఘు పరిశ్రమల మంత్రి కొండా లక్ష్మణ్ నిన్నఇక్కడ పత్రికా ప్రతినిధులకు తెలియజేశారు.

లఘుపరిశ్రమల మంత్రి నల్లగొండ జిల్లాలో కాంగ్రెస్ ఎన్నికల ప్రచార కార్యక్రమాల నిర్వహణ బాధ్యతలను వహించి వున్న విషయం పాఠకులకు తెలిసినదే.

గతంలోకమ్యూనిస్టుపార్టీలోకార్యకర్తలుగాను, పార్టీ సానుభూతి పరులుగాను వ్యవహరించిన వారినాడు కాంగ్రెస్‌లోచేరి కాంగ్రెసు అభ్యర్థుల విజయాన్ని సాధించుటకు కృషి చేయుట ద్వారా సంస్థను బలపరుస్తున్నారని యిప్పుడున్న వాతావరణం యథాతథంగావుంటే కాంగ్రెసు అభ్యర్థులకు ఆర్థిక సహకారం సమృద్ధిగాలభిస్తే ఈ జిల్లాలోని పార్లమెంటు, అసెంబ్లీ స్థానాలు పూర్తిగా కాంగ్రెస్‌కు కైవసమౌతాయన్న అభిప్రాయాన్ని ఆయన వ్యక్తంచేశారు. అధికారంలో వున్న కాంగ్రెసు ప్రభుత్వాలు కల్పించిన ప్రయోజనాల దృష్ట్యా ఓటర్లలో ఈ మార్పు కలిగి వుంటుందని రాష్ట్ర మంత్రి శ్రీ కొండా లక్ష్మణ్ పేర్కొంటూ దీనికి తమ మద్దతు నిస్తున్నారు.

జిల్లా లోకల్ లైబ్రరీ అథారిటీ ప్రారంభోత్సవం

కరీంనగర్, జన 31

కరీంనగర్ జిల్లా లోకల్ లైబ్రరీ అథారిటీకి వచ్చేనెల 4 న స్థానిక జిల్లా కేంద్రగ్రంథాలయములో శ్రీఅయ్యంకి వేంకట రమణయ్య ప్రారంభోత్సవం చేస్తారు. ప్రారంభోత్సవ సభకు శ్రీ కె. రాఘవరెడ్డి అధ్యక్షత వహిస్తారు. కార్యక్రమంలో శ్రీయుతులు పామారి నాగభూషణం, కోదాటి నారాయణ రావు, చుండి జగన్నాథం, కరీంనగర్ జిల్లాపరిషత్తు అధ్యక్షులు కె. పొన్నారావు శ్రీమతి ఓం దేవి మహేంద్ర పాల్గొంటారు.

తగరపు వలస పంచాయతి

హైదరాబాద్, జనవరి 31

విశాఖపట్నం జిల్లా భీమునిపట్నం తాలూకాలోని తగరపు వలస పంచాయతిని రద్దుపరుస్తూచేసిన ఉత్తర్వును 1961 డిసెంబరు మొదటి తేదీనుంచి మరో నాలుగు నెలలవరకు అమల్లో వుంచడానికి 1962 ఏప్రిల్ 1వ తేదీన యీపంచాయతీని పునర్నిర్మించడానికి పంచాయతీ రాజ్య కమీషనరు ఉత్తర్వులు జారీచేశారు.

పహిరాబాదు అడవిలో బాలుని హత్య

జహీరాబాదు, జన 31

జహీరాబాదు అడవులలో నిన్న ఉదయం మీర్జాచంద్ బేగ్ బండితోలు వాని గొడ్డలి దెబ్బలవల్ల మృతిచెందాడన్నవార్త యిక్కడిప్రజలలో అలజడి కలిగించింది.

ఈహత్యా సమాచారం అందగానే స్థానిక పోలీసు సర్కిల్ యిన్స్పెక్టర్ శ్రీ అసదుల్లాఖాన్, యిన్స్పెక్టర్ శ్రీ వెంకటేశ్వరరావుయీసంఘటనజరిగిన స్థలానికి వెళ్ళి పంచాయతీజరిపి పరీక్ష నిమిత్తం శవాన్ని ఆస్పత్రికిపంపి నిందితుని అరెస్టుచేశారు. మృతిచెందిన మీర్జాచంద్ బేగ్ అడవి చౌకీదారుని తమ్ముడు. అతని అన్నస్థానములో అడవిని కాపలాకాస్తుండగా ఒక బండి అనుమతిలేకుండా అడవిలోకి వచ్చినందున దానిని అడవిలోకి తీసుకురావద్దని అడవి కాపలా కాస్తున్న ఆ పిల్లవాడు బండివానితో అన్నాడని బండితోలేవాడు రెచ్చిపోయి దగ్గర వున్న గొడ్డలితో కొట్టాడని తెలుస్తున్నది.

(ఎ. ఎన్. ఎస్)

100 మిలియన్ డాలర్ల సమితిబాండ్లు

కొనుటకు కాంగ్రెస్ అనుమతికై కెన్నడీ అభ్యర్థన

వాషింగ్‌టన్, జన 31

ఐక్యరాజ్యసమితి జారీచేయు బాండ్లను 100 మిలియన్ డాలర్ల మేరకు ఖరీదు చేసి ప్రపంచమంతటా శాంతిని పరిపోషించుటలో సహకారమొనర్చుటకు అనుమతినీయాల్సిందిగా ప్రెసిడెంట్ కెన్నడీ నిన్న అమెరికా కాంగ్రెస్‌ను అభ్యర్థించారు.

ఐక్యరాజ్య సమితి ఆర్థిక క్లిష్టతను తొలగించుటకు అమెరికా సహాయపడకున్న సోవియట్ యూనియన్ ప్రయోజనాలకు లాభం చేకూరుతుందని కెన్నడీ కాంగ్రెస్‌కు అంపికసందేశంలో పేర్కొన్నారు.

శాశ్వత అంతర్ ఆఫ్రికా సంస్థ

యేర్పాటుకు ఆఫ్రికా దేశాల శిఖరాగ్ర సమావేశ తీర్మానం

లాగోస్, జనవరి 31

20 ఆఫ్రికాదేశాల శిఖరాగ్ర సమావేశం గతరాత్రి ఇచట ముగిసింది. ఒక నూతన శాశ్వత అంతర్ ఆఫ్రికా సంస్థను నెలకొల్పుటకు యీ సమావేశము తీర్మానించింది. నైజీరియా గవర్నర్ జనరల్ డా॥నామ్‌డీఅజికివె తన తుది ఉపన్యాసంలో యీ సమావేశాన్ని చరిత్రాత్మక సమావేశంగా వర్ణించారు. ఆఫ్రికాదేశాల ఐక్యతకు శిఖరాగ్ర సమావేశం గట్టి పునాది వేసిందని ఆయనఅన్నారు- ఆఫ్రికా మరియు మలగాసీప్రతినిధులఅసెంబ్లీని, మంత్రిమండలిని యేర్పాటుచేయుటకు సూత్రప్రాయంగా ఒక తీర్మానము చేయబడింది.

ఫిబ్రవరి 12న నాగ్పూర్‌కు ప్రధాని ఆగమనం

నాగ్పూర్, జనవరి 31

ప్రధానమంత్రి శ్రీ నెహ్రూ ఫిబ్రవరి 12న నాగ్పూర్‌ను దర్శిస్తారని నాగ్పూర్ నగర కాంగ్రెసు కమిటీ అధ్యక్షులు ప్రకటించారు. నాగ్పూరునకు వచ్చుటకు ముందు ఆదేరోజు ఉదయం ప్రధాని అకోలా యెన్నికల సమావేశములో పాల్గొంటారు. నాగ్పూరులో ఒక బహిరంగ సభలో ఉపన్యసించిన పిదప ఫిబ్రవరి 13న ఆయన న్యూఢిల్లీకి వెళుతారు.

మలయా సమాఖ్య ఏర్పాటుకు సింగపూర్ అసెంబ్లీ ఆమోదం

సింగపూర్, జనవరి 31

మలయా, సింగపూర్, సార్వర్, ఉత్తర బోర్నియో, బ్రునెయ్‌లతో మలయా సమాఖ్య నేర్పాటు చేయాలని సమాఖ్య ప్రధాని తుంకు అబ్దుల్ రహమాన్ సూచించిన ప్రణాళికను సింగపూర్ శాసనసభ నిన్న సూత్రప్రాయంగా ఆమోదించింది. తీర్మానం అత్యధిక మెజార్టీ ఓట్లతో ఆమోదం పొందింది.

మున్సిపల్ బడ్జెటు పద్దులపై సభ్యుల విమర్శ

మున్సిపల్ కార్పొరేషన్ సమావేశంలో

హైదరాబాద్, జనవరి 31

హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ బడ్జెట్ సమావేశము తిరిగి నిన్న జరిగింది. దీనిలో బడ్జెటు పద్దులపై సభ్యులు (రెండవ రోజుసకూడ) సాధారణ చర్చ జరిపారు. సమావేశానికి డిప్యూటీ మేయర్ శ్రీ యం. వెంకటేశం అధ్యక్షత వహించారు.

చర్చలో పాల్గొన్న సభ్యులలో కార్పొరేషన్‌లోని ప్రతిపక్షానికి చెందిన 6 గురు సభ్యులు, కాంగ్రెసుపక్షానికి చెందిన ముగ్గురు సభ్యులు కలరు. కాంగ్రెసు పక్షానికి చెందిన శ్రీ జిలానీ మినహా మిగతా సభ్యులలో మిగిలిన ఇద్దరు ప్రతిపక్ష సభ్యులతో కలసి స్థానాసంఘ అధ్యక్షులు సమావేశానికి అందచేసిన బడ్జెట్ ప్రతిపాదనలను, అంచనాలను విమర్శించారు.

రేపటి జనరల్ ఎన్నికలలో నగర నివాసుల వర్గాల నుంచి అభ్యర్థులుగా పోటీ చేయనున్న నలుగురు మజ్లిస్ సంస్థ సభ్యులలో యిద్దరు కార్పొరేషన్‌లో సభ్యత్వం కలిగివున్నారు. కార్పొరేషన్ సభ్యులుగావున్న యీ యిద్దరు బడ్జెట్ పద్దులపై మాట్లాడ్తూ పాతనగరాన్ని అశ్రద్ధతో వుపేక్షించి గాలికి వదిలివేయటము జరిగిందని ఆ ప్రాంతమంతా మురికి వాడలుగా రూపొందాయని అక్కడ నివసించే ప్రజలు యిబ్బందులకు గురిఅవుతున్నారని పేర్కొన్నారు- ఈ ప్రసంగాలలో మున్సిపల్ బడ్జెట్ సమావేశము ఎన్నికల ప్రచారసభగా రూపొందింది- ప్రతిపక్ష సభ్యుడు శ్రీ నజీరుద్దీన్ తమ ప్రసంగంలో నాంపల్లి రైల్వేస్టేషనుకు యెదురుగా వున్న మున్సిపల్ శిరాయ్(ముసాఫిర్ ఖానా) శతశతాబ్దానికి చెందిన చరిత్రా వశేషంగా మిగిలివున్నదని దానిలోని గదులలో మానవమాత్రులెవరూ బసచేయజాలరని అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు-

కాంగ్రెసు పక్షసభ్యుడు శ్రీ సత్యనారాయణశాస్త్రి కార్పొరేషన్ నిర్వహణశాఖపూర్తిగా సంస్కరించబడవలసిన అవసరమున్నదన్నారు- పన్నుల వసూళ్ళను గురించి దీనిలో కొంత లోపంచాలా కాలంనుంచి కనపడుతున్నదనిచెప్పి లైసెన్సులు కట్టకుండా నగరంలో అసంఖ్యాకమైన అక్రమైకిళ్ళ దుకాణాలు వ్యాపారాలనుసాగిస్తున్నాయని యిలాంటి వ్యాపారాలు చేసే దుకాణాలు నగరమున్సిపల్ సరిహద్దులలో ఆరు, యేడు వేలు వుంటాయని ఆయన వివరించారు.

ఉస్మాన్‌గంజ్ ప్రాంతంలో జరిగే ఆక్షాయ్ పన్ను వసూళ్లుసంతృప్తికరంగా లేవని ఆప్రాంతంలో పన్నువిధింపునకు అర్హమైన వస్తువులున్న లారీలనుపన్ను వసూలు చేయకుండానే గంజ్‌లో ప్రవేశించుటకు అనుమతించటం జరుగుతోందని పేర్కొని బహుశా యీవిధంగా జరగటం సౌకర్యందృష్ట్యానే మోనన్న అభిప్రాయాన్ని శ్రీసత్యనారాయణ శాస్త్రి వ్యక్తంచేశారు. ఈపరిస్థితులను బట్టి ఆలోచిస్తే వచ్చే ఆదాయాన్ని యీవిధంగా కోల్పోవటము తటస్థిస్తున్నదన్న భావము కలుగుతోందని ఆయన అన్నారు.

శ్రీ ఎస్. యం. జిలానీ తమ ఉపన్యాసంలో నగరంలో నివసించేపౌరుల ఆరోగ్య పరిరక్షణకు మున్సిపల్ కార్పొరేషన్ శ్రద్ధతీసుకోవాలని విజ్ఞప్తిచేశారు. సికిందరాబాదులోను, పాతనగరంలోను క్రీడాస్థలాలు యీతకొలనులు యేర్పాటుచేయుటకు అవసరమయ్యే డబ్బును కేటాయించాలని ఆయన కోరారు. బొంబాయి మద్రాసు నగరాలలో ఆయామున్సిపల్ కార్పొరేషన్లు నిర్మించిన స్టేడియంల స్థాయిలో మీర్ జములాల్ టాంక్ బెడ్‌ను మొదటి తరగతి స్టేడియముగా రూపొందించవలసిందని కార్పొరేషన్‌కు శ్రీ ఎస్. ఎం. జిలానీ సూచించారు. స్వతంత్రుల పక్షనాయకుడు శ్రీలక్ష్మీనారాయణ కార్పొరేషన్ నూతన భవనాలను నిర్మించుటకై పూల్‌బాగ్ వద్ద ఖాళీస్థలాన్ని సేకరించటం పూర్తిఅయినా భవన నిర్మాణం విషయములో ఆలస్యము జరుగుతోందని కార్పొరేషన్ సభ్యుల దృష్టికి తెచ్చారు. ఈపరిస్థితిలో కార్పొరేషన్ సమావేశం వాయిదావడింది.

(మొదటి పేజీ తరువాయి)

రంజరుపుకున్నదని ఎవరికైనా తోచకమానదు," అని ప్రధాని అన్నారు.

"తమపై భారతదేశం దాడికి దిగబోతున్నదని పాకిస్తాన్ భద్రతా మండలికి ఫిర్యాదుచేసింది. కానిమనం పాకిస్తాన్ పై దాడికి దిగడంలేదు. జాతి నిర్మాణ కార్యక్రమాలలో అభివృద్ధి పథకాల అమలులో నిమగ్నమై ఉన్నాము. మన దేశాభివృద్ధికైఇంకా చేయవలసిన పనులు ఎన్నోఉన్నాయి. పాకిస్తాన్ పాలకులకు కాశ్మీర్ సమస్యను అప్పుడప్పుడు బయటికి తీయడం మినహా వేరేపనేమీ లేనట్టున్నది. భారతదేశం ఆర్థికంగా పారిశ్రామికంగా బలపడుతనే అది తన అన్ని సమస్యలనుసమర్థంగా పరిష్కరించుకోగలదు. కాని కేవలం నినాదాల చేసినందువల్ల ప్రయోజనం లేదు" అని ప్రధాని నెహ్రూ తెలిపారు.

అంతర్ అమెరికా వ్యవస్థ నుండి క్యూబా తొలగింపు

ఓ.ఏ.ఎస్. సంస్థ సమావేశంలో అంగీకారం

ఉరుగ్వే జన 31

అంతర్ అమెరికా వ్యవస్థనుండి క్యూబాను తొలగించుటకు అమెరికా దేశాల ఓ.ఏ.ఎస్- సంస్థ సమావేశం నిన్న యిక్కడ అంగీకరించింది. క్యూబాను తొలగించుటకు కావలసిన 2 వ వంతు మెజారిటీ నిన్నటి సమావేశంలో పాల్గొన్న 14 దేశాల వలన లభించింది.

ఛంబా నుండి పార్లమెంటుకు స్వతంత్రపార్టీ కార్యదర్శి పోటీ

సిమ్లా, జన 31

స్వతంత్ర పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ ఎమ్. ఆర్. మాసాని హిమాచల్ ప్రదేశ్ ఛంబా పార్లమెంటరీ నియోజకవర్గానికి నామినేషన్ పత్రాలను దాఖలు చేశారు.

నేడే భద్రతాసంఘ సమావేశం

న్యూయార్క్, జన 31

భారత— పాకిస్తాను దేశాల మధ్యనున్న కాశ్మీర్ వివాదాన్ని చర్చించేందుకై భద్రతా సంఘం గురువారంనాడు రాత్రి 8 గంటలకు సమావేశ మవుతుందని అధికారరీత్యా తెలిసింది.

కాశ్మీర్ వివాదాన్ని పరిష్కరించే ఉద్దేశ్యం

ప్రధాని నెహ్రూకులేదని అయూబుఖాన్ ఆరోపణ

కరాచి, జన 31

కాశ్మీర్ వివాదాన్ని పరిష్కరించే ఉద్దేశం ప్రధాని నెహ్రూకులేదని ఇట్టి స్థితిలో ఢిల్లీకి కాశ్మీర్ సమస్యను చర్చించడానికి వెళ్ళి ప్రయోజనం లేదని పాక్ అధ్యక్షులు అయూబ్ ఖాన్ అభిప్రాయపడినాడు.

ఈ మధ్య కాశ్మీర్ సమస్యను ఉభయ దేశాలు పరస్పరం సంప్రదించుకోవాలని ఇతరుల మధ్యవర్తిత్వాన్ని భారతదేశం అంగీకరించదని భారత ప్రధాని నెహ్రూచేసిన ప్రకటనను అయూబ్‌ఖాన్ దృష్టికి పత్రికా ప్రతినిధులు తేగా నెహ్రూ తెలుపుతున్న దానిలో తమకు క్రొత్త అంశం ఏమీ కాన్పించలేదన్నాడు.

కాంగో సమస్యపై భద్రతా మండలిలో రష్యా తీర్మానం ఓటమి

న్యూయార్క్, జన 31

భద్రతామండలిలో కాంగో సమస్యను చర్చకుతెచ్చుటలో రష్యాప్రయత్నము విఫలమయింది. ఒక్క రుమేనియా రష్యా తీర్మానాన్ని బలపరచింది. ఘనా, సంయుక్త అరబ్ రిపబ్లిక్ తటస్థంగా ఉండినవి. మిగతా సభ్యదేశాలన్నీ తీర్మానాన్ని వ్యతిరేకించినవి.

మునిసిపల్ వ్యవహారాల శాఖా మంత్రి శ్రీ మందుముల నరసింగరావు ఖమ్మం, భాజీపేటలలో పర్యటించి ఫిబ్రవరి 2 వ తేదీన ఉ. 10-50 గంటలకు రాజధానికి చేరుకుంటారు.

మీరు ఉపయోగించునప్పుడు చెల్లించవచ్చును
సులభమైన వాయిదాల పద్ధతిపైన
* ఓరియంట్ పంకాలు
* బుష్ రేడియోలు
* హిందూ సైకిల్స్
* కుట్టు మిషనులు.
వివరములకు సంప్రదించండి:
హి-పర్చేజ్ బ్యాంక్ పద్ధతి బ్యాంక్ ఆఫ్ ఇండియా ఎదుట. ఫోన్: C/o నెం: 6251
హైర్ పర్చేజ్ ప్రొమోటర్స్ 62 మహాత్మాగాంధి రోడ్ సికింద్రాబాద్, (ఫోన్: 73371)
ఎగ్జిబిషన్‌లోని మా స్టాల్స్ నెంబర్లు: 723 మరియు 724 ను సందర్శించండి.

నేటి రాత్రి! నేటి రాత్రి!!
ఒక భారతీయ స్త్రీ మాత్రమే తన పతి కోసం ఇంతటి మహోన్నతమైన త్యాగం చేయగల్గుతుంది.
భాస్కర్ ప్రొడక్షన్స్ వారి బ్రహ్మాండమైన పౌరాణిక చిత్రం...
మోహినీరుక్మాంగద
(ఏకాదశీ మహాత్మ్యం)
తా: జమున, బాలయ్య, రేలంగి, సూర్యకాంతం, బాలనరస్వతి, కాంతారావు, కృష్ణకుమారి, మిక్కిలినేని.
దర్శకత్వం: కె. ఎస్. ప్రకాశరావు. సంగీతం: ఘంటసాల.
అశోక్- హైదరాబాద్. 2-30, 6-00, 9-30.
మనోహర్- సికింద్రాబాద్. 6-00, 9-30.
రాజరాజేశ్వరి- వరంగల్ — వెంకటలక్ష్మి- ఖమ్మం మెటు
—ఈస్టిండియా రిలీజ్.

రాజ్‌కమల్ వారి
శ్రీ
రాజకమల చిత్ర
టెక్నికలర్ చిత్రం
దర్శకత్వం:- వి. శాంతారాం
సంగీతం:- సి. రామచంద్ర
6 వ సంయుక్త వారం
బసంత్ హైదరాబాద్ — ప్లాజా సికింద్రాబాద్
రోజూ 3 ఆటలు: 2-30, 6-00 9-30

నేటి రాత్రి

జగ్గయ్య సమర్పించుచున్న జాగృతి చిత్రా వారి:
పదండి ముందుకు
తారాగణం:- జగ్గయ్య, జమున, గుమ్మడి, రమణారెడ్డి, నాగయ్య, కాంతారావు, కె. వి. ఎస్. శర్మ, సి. ఎస్. ఆర్, ఎస్. వి. రంగారావు, జి. వరలక్ష్మి, హేమలత, రాజసులోచన, కొత్తగా ప్రవేశపెట్టబడిన బాలనటుడు సురేష్, (హైదరాబాద్ నుండి)
దర్శకత్వం: వి. మధుసూదన్‌రావు. సంగీతం: కోదండపాణి.
నేటి రాత్రి
సాగర్ హైదరాబాద్ — చిత్రా సికింద్రాబాద్
ప్రతిరోజు 3 ఆటలు: 2-30, 6-0, 9-30.
లక్ష్మి వరంగల్ — ప్రభాత్ (పూర్తిగా కొత్తగాచేయబడినది.) ఖమ్మం
—వాణి ఫిల్మ్ డిస్ట్రిబ్యూటర్స్ విడుదల.

Edited Printed and Published by N. NarothamReddy M. A. for the Golkonda Publications Ltd Golkonda Printing press Hyderabad A. P.